NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
మన కోసం మన వార్త
APTEL/2009/31957 తెలుగు దినపత్రిక

తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి, గురువారం 12-09-2024 సంపుటి : 15 సంచిక : 81, పేజీలు 12 వెల : 4/-



3 లో..

## అంధుల కోసం తొలి బ్రైలీ ఎసి రిమోట్.. ఎల్‌జి ఆవిష్కరణ



3 లో..

## ఏటా 32వేల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్



# ఆకాంక్షలను నెరవేరుస్తాం

- నూతన ఎస్సైలతో సీఎం రేవంత్
- ట్రెయినీ ఎస్సైలకు మెడల్స్ అందజేత
- తెలంగాణ పోలీస్ అకాడమీలో కార్యక్రమం
- పోలీస్ స్కూల్ ఏర్పాటుకు 50 ఎకరాలు
- రాబోయే రెండేళ్లలో స్కూల్ నిర్మిస్తాం
- సీఎం రిలీఫ్ ఫండ్‌కు 11 కోట్ల విరాళం
- చెక్కు అందజేసిన డీజీపీ జితేందర్



వార్త 2లో

తెలంగాణ పోలీస్ అకాడమీలో బుధవారం సబ్ ఇన్?స్పెక్టర్ల మూడో బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్? జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్?రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ శిక్షణలో మెరుగైన ప్రదర్శన చేసిన వారికి సీఎం మెడల్స్ అందించారు. పోలీస్ స్కూల్ ఏర్పాటుకు 50 ఎకరాలు కేటాయిస్తామని, రాబోయే రెండేళ్లలో పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పోలీసు సిబ్బంది పిల్లలు ఒకేచోట చదువుకోవాలని సూచించారు. అంతకుముందు పోలీస్ విభాగం తరఫున 11 కోట్ల 6 లక్షల 83 వేల 571 రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధికి ఉన్నతాధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్, శివధర్ రెడ్డి తదితరులు రేవంత్?రెడ్డికి చెక్?ను అందజేశారు.

## గోదావరి వరదలపై అప్రమత్తంగా ఉండండి..మంత్రి

భద్రాచలం : నీలగిరి వార్త ప్రతినిధి

భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఇక్కడి వరద ఉద్ధృతిని పరిశీలించారు. విస్తా కాంప్లెక్స్ వద్ద మురుగునీరు బయటకు తోడే ప్రక్రియ, గోదావరి కరకట్ట వద్ద వరద ఉద్ధృతి, కొత్త కరకట్ట నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో నీటి పారుదల, పంచాయతీ, ఆర్అండ్‌బీ, అగ్రికల్చర్, విద్యుత్, వైద్య శాఖల అధికారులతో సమీక్షించారు. వరదల కారణంగా ఎదురయ్యే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కూలిపోయిన విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. గోదావరిలో నీటి ప్రవాహం 50 అడుగులు దాటి ప్రవహిస్తున్నందున ఎప్పటికప్పుడు వరద ఉద్ధృతిపై పత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.



గత వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాలు మనకు ఇప్పుడు శాపాలుగా మారాయని సీఎం చంద్రబాబు ఆరోపించారు. బుడమేరు పట్ల నాటి సర్కారు వహించిన నిర్లక్ష్య ధోరణి విజయవాడకు ముప్పుగా పరిణమించిందని చెప్పారు. ఐదేళ్లలో ఒక్కసారి కూడా బుడమేరు పూడిక తీయలేదని, గండ్లు పూడ్చలేదని విమర్శించారు. దీంతో భారీ వర్షాలకు విజయవాడను కనీవినీ ఎరగని వరద ముంచెత్తిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## ప్రతి ఎకరానికి రూ.10 వేలు ఇస్తాం..

- రైతులు అధైర్యపడొద్దు: చంద్రబాబు
- అన్ని విధాల ఆదుకుంటాం
- గత ప్రభుత్వ పాపాలే ఇప్పుడు శాపాలయ్యాయి
- బెజవాడను ముంచింది జగన్ అండ్ కోనే
- ప్రకాశం బరాజ్ ను కూల్చే కుట్ర కూడా వాళ్లదే
- కొల్లేరు వరద ప్రాంతాలలో చంద్రబాబు పర్యటన
- ఏలూరులో రైతన్నలతో ముఖాముఖి
- పోలవరం పూర్తి చేస్తామని హామీ..

వార్త 2లో



## హైడ్రా చేతికి ఫుల్ పవర్స్?

మరో కీలక బాధ్యతల అప్పగించిన సీఎం రేవంత్?
బిల్డింగ్ పర్మిషన్లకు హైడ్రా పర్మిషన్? ఉండాల్సిందే
ఎన్‌ఓసీ పొందితేనే కొత్త నిర్మాణాలకు చాన్స్?
చెరువుల పరిరక్షణ, ఆక్రమణలు జరగకుండా నిర్ణయం
మధ్య తరగతి ప్రజలు నష్టపోకుండా చర్యలు

వార్త 2లో



## మేం చెప్పిందే నిజం ..

- గిరిజనుల సొమ్ము బొక్కేశారు
- గిరిజనుల సొమ్ము ఎన్నికలకు వాడారు
- వాల్మీకి కుంభకోణంలో కాంగ్రెస్? నేతలు
- చార్జిషీట్‌లో వివరాలు వెల్లడించిన ఈడీ
- 187 కోట్లు దారి మళ్లించారని నిర్ధారణ
- హైదరాబాద్‌కు చెందిన బిల్డర్ కూడా ఉన్నారు
- తెలంగాణ కాంగ్రెస్ నేతలకూ భాగస్వామ్యం
- దోషులను కఠినంగా శిక్షించాలన్న కేటీఆర్

వాల్మీకీ స్కామ్ పైసలే తెలంగాణ కాంగ్రెస్ మొన్న జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వాడిందని.. ముందు నుంచి తాము అన్నదే నిజమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిరిజనుల బాగుకోసం ఖర్చు చేయా ల్సిన సొమ్మును ఎన్నికల ప్రచారం కోసం వాడుకున్న కాంగ్రెస్ నేతలను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం దీనికి సంబంధించిన వివరాలను ట్వీట్ చేశారు.

వార్త 2లో

## ఎలక్ట్రానిక్స్ రంగంలో అందుబాటులోకి రానున్న 60 లక్షల ఉద్యోగాలు : మోదీ



వార్త 2లో

## మాకు మరో 20 సీట్లు వచ్చి ఉంటే వీరంతా జైళ్లలో మగ్గేవారు : మల్లికార్జున్ ఖర్గే

జమ్ము కశ్మీర్ నీలగిరి వార్త ప్రతినిధి

జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారం ముమ్మరం చేశాయి. అనంత్‌నాగ్‌లో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే బుధవారం ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. ఇవాళ దేశంలో మైనారిటీ ప్రభుత్వం కొలువుతీరిందని, అంతకుముందు బీజేపీ 400కుపైగా స్థానాలు గెలుచుకుంటామని ప్రగల్బాలు పలికిందని, మీ 400 సీట్లు ఎక్కడున్నాయని ఎద్దేవా చేశారు. 400పైగా సీట్లు సాధిస్తామని డప్పు కొట్టుకున్న కాషాయ పార్టీకి అతికష్టం మీద 240 స్థానాలే దక్కాయని వ్యాఖ్యానించారు. తమకు మరో 20 సీట్లు వచ్చిఉంటే ఈ కాషాయ నేతలంతా జైల్లో మగ్గేవారని, వారికి అదే సరైన ప్రదేశమని ఖర్గే పేర్కొన్నారు. మరోవైపు మణిపూర్ మళ్లీ భగ్గుమంటున్నా మోదీ సర్కార్ చోద్యం చూస్తోందని కాంగ్రెస్ నేత సుప్రియా శ్రీనటే అన్నారు.



## కోర్టు ఆదేశాలను అమలు చేయండి..

### అసెంబ్లీ సెక్రటరీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వినతి

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాలపై బీఆర్ఎస్ యాక్షన్ మొదలుపెట్టింది. కోర్టు ఆదేశా లు అమలు చేయాలని కోరేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇవాళ అసెం బ్లీ స్పీకర్ కార్యాలయానికి వెళ్లారు. ఈ మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద అసెంబ్లీ సెక్రటరీకి వినతి పత్రాన్ని అందజేశారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ముగ్గురు ఎమ్మెల్యేలపై నెలరోజుల్లో చర్యలు తీసుకోవాలని, లేదంటే తామే సుమోటోగా కేసు మళ్లీ విచారిస్తామని హైకోర్టు ఇటీవల స్పీకర్‌కు సూచించిన విషయం తెలిసిందే.



# హైడ్రా చేతికి ఫుల్ పవర్స్?

మరో కీలక బాధ్యతల అప్పగించిన సీఎం రేవంత్?

బిల్డింగ్? పర్మిషన్లకు హైడ్రా పర్మిషన్? ఉండాల్సిందే

ఎన్ఓసీ పొందితేనే కొత్త నిర్మాణాలకు చాన్స్?

చెరువుల పరిరక్షణ, ఆక్రమణలు జరగకుండా నిర్ణయం

మధ్య తరగతి ప్రజలు నష్టపోకుండా చర్యలు

హైదరాబాద్?:నీలగిరి వార్త ప్రతినిధి

హైదరాబాద్ సిటీలో నిత్యం ఎక్కడో ఒకచోట ఆక్రమణల కూల్చివేతలతో దూసుకెళుతున్న హైడ్రాకి ప్రభుత్వం మరో కీలక బాధ్యతలను అప్పగించినట్టు తెలుస్తోంది. ప్రభుత్వం మంజూరు చేసే బిల్డింగ్ పర్మిషన్ల ప్రక్రియలోనూ హైడ్రాను చేర్చే యోచనలో సీఎం రేవంత్? యేచిస్తున్నట్టు సమాచారం. ఇళ్ల నిర్మాణాలకు హైడ్రా వద్ద కూడా ఎన్ఓసీ పొందాలనే కొత్త నిబంధన దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను తొలగించడం, చెరువులను రక్షించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)ను తీసుకువచ్చింది. కాగా, బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో హైడ్రా అనుమతి లేకుండా ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే ఆ ఇంటి నెంబర్, కరెంట్, నల్లా కనెక్షన్లను తొలగించనున్నట్లు సమాచారం. పేద, మధ్య తరగతి ప్రజలు నష్టపోకుండా ఉండేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వచ్చే అవకాశం ఉంది.

# మేం చెప్పిందే నిజం ..

గిరిజనుల సొమ్ము బొక్కేశారు

గిరిజనుల సొమ్ము

ఎన్నికలకు వాడారు

వాల్మీకి కుంభకోణంలో కాంగ్రెస్? నేతలు

చార్జిషీట్‌లో వివరాలు వెల్లడించిన ఈడీ

187 కోట్లు దారి మళ్లించారని నిర్ధారణ

హైదరాబాద్?కు చెందిన బిల్డర్? కూడా ఉన్నారు

తెలంగాణ కాంగ్రెస్ నేతలకూ భాగస్వామ్యం

దోషులను కఠినంగా శిక్షించాలన్న కేటీఆర్?

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

వాల్మీకీ స్కామ్ పైసలే తెలంగాణ కాంగ్రెస్ మొన్న జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వాడిందని.. ముందు నుంచి తాము అన్నదే నిజమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిరిజనుల బాగుకోసం ఖర్చు చేయాల్సిన సొమ్మును ఎన్నికల ప్రచారం కోసం వాడుకున్న కాంగ్రెస్ నేతలను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం దీనికి సంబంధించిన వివరాలను ట్వీట్ చేశారు.

**187 కోట్లు దారి మళ్లించారు..**

వాల్మీకి కుంభకోణంలో కాంగ్రెస్ నేత, కర్నాటక మాజీ మంత్రి బీ నాగేంద్రనే కీలక సూత్రధారి అని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన చార్జిషీట్‌లో నిర్ధారించిందని కేటీఆర్ అన్నారు. కర్నాటక మహర్షి వాల్మీకి షెడ్యూల్డ్ ట్రైబ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన రూ.187 కోట్లు ఏకంగా కాంగ్రెస్ మంత్రి చేతులమీదుగా దారిమళ్లాయని తెలిపారు. ఆ సొమ్ము తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మొన్న లోక్‌సభ ఎన్నికల ఫండింగ్ కోసం ఉపయోగించిందని పేర్కొన్నారు.

**తెలంగాణ కాంగ్రెస్ నేతల హస్తం..**

వాల్మీకి స్కామ్‌లో ప్రధాన నిందితుడు సత్యనారాయణ వర్మ హైదరాబాద్‌కు చెందిన బిల్డర్ అని తెలిపారు. తెలంగాణకు చెందిన ఇద్దరు కీలక కాంగ్రెస్ నేతలకు సత్యనారాయణ వర్మ అత్యంత సన్నిహితుడని చెప్పారు. ఇతనికి సంబంధించిన వ్యాపారంలోనూ ఇక్కడి కాంగ్రెస్ నేతలు భాగస్వాములుగా ఉన్నట్టు అనుమానాలు ఉన్నాయన్నారు. ఇంకా చాలామంది కాంగ్రెస్ పెద్దలు ఉన్నారు అనేది నిర్వివాదమని వ్యాఖ్యానించారు. దర్యాప్తు సంస్థలు వాల్మీకి స్కామ్ నిజాలు నిగ్గుతేల్చాలని.. దోషులను కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎలక్ట్రానిక్స్ రంగంలో అందుబాటులోకి రానున్న 60 లక్షల ఉద్యోగాలు : మోదీ

న్యూఢిల్లీ:నీలగిరి వార్త ప్రతినిధి

దేశీయంగా పెద్దసంఖ్యలో చిప్స్ తయారీపై భారత్ ప్రస్తుతం దృష్టిసారించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సెమీకండక్టర్ మ్యాన్యుఫ్యాక్చరింగ్‌ను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్నదని చెప్పారు. గ్రేటర్ నోయిడాలో బుధవారం ఇండియా ఎక్స్పో మార్ట్‌లో సెమీకాన్ ఇండియా 2024 ప్రారంభ కార్యక్రమంలో మోదీ ప్రసంగించారు. సెమీకండక్టర్ మ్యాన్యుఫ్యాక్చరి ంగ్‌ను పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలతో బాసటగా నిలుస్తున్నదని చెప్పారు. భారత్ అనుసరిస్తున్న విధానాలతో భారత్‌లో లక్షన్నర కోట్లకు పైగా విలువైన పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ఎలక్ట్రానిక్ రంగ మార్కెట్ 150 బిలియన్ డాలర్లకు పైగా ఉందని, దీన్ని మరింత పెంచాలనేది తమ లక్ష్యమని ప్రధాని వివరించారు. ఈ దశాబ్దం చివరికి మన ఎలక్ట్రానిక్ రంగం 500 బిలియన్ డాలర్ల స్థాయికి ఎదగాలనే లక్ష్యం నిర్దేశించు కున్నామని తెలిపారు. దీంతో భారత యువత కోసం ఈ రంగం నుంచి ఏకంగా దాదాపు 60 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. నైపుణ్యాలు సంతరించుకుంటే పెద్దసంఖ్యలో ఉపాధి అవకాశాలు మన యువతకు పుష్కలంగా లభిస్తాయని మోదీ వివరించారు.

# కొల్లేరుకు పెరిగిన వరద ఉధృతి

భీమవరం,

:కొల్లేరుకు వరద ఉధృతి పెరగడంతో లంక గ్రామాల్లో ఆందోళన నెలకొంది. 8 రోజులుగా లంక గ్రామాలు వరదలోనే ఉన్నాయి. పెద ఎడ్లగాడి వంతెన వద్ద సోమవారం 3.41 మీటర్లు ఉన్న వరద.. మంగళవారానికి 3.46 మీటర్లకు చేరింది. కొల్లేరులో నీరు పెరగడంతో మండవల్లి, కైకలూరు, పెదపాడు, ఏలూరు రూరల్, ఆకివీడు, ఉంగుటూరు, దెందులూరు మండలాల్లోని సాధారణ గ్రామాల్లోకీ నీరు వచ్చింది. ఆటపాక పక్షుల కేంద్రంలోని 274 ఎకరాల చెరువు కొల్లేరులో కలిసిపోయింది. కొల్లేరు ఇలవేల్పు పెద్దింట్లమ్మ ఆలయానికి కైకలూరు, దెందులూరు నుంచి మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. ఏలూరు-కైకలూరు ప్రధాన రహదారిపై నుంచి 3.5 అడుగుల ప్రవాహం ఉండటంతో రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. మండవల్లి మండలంలోని పెనుమాకలంక, నందిగామ లంక, ఇంగిలిపాక లంక, నుచ్చుమిల్లి, తక్కెళ్లపాడు, పులపర్రు, కొవ్వాడ లంక, మణుగునూరు, కైకలూరు మండలం శృంగవరప్పాడు, పందిరిపల్లిగూడెం, కొట్టాడ, నత్తగుల్లపాడు, ఏలూరు రూరల్ మండలం కోమటిలంక, గుడివాకలంక, పైడిచింతపాడు, పెరిగింది.

# ఆకాంక్షలను నెరవేరుస్తాం

నూతన ఎస్సైలతో సీఎం రేవంత్

ట్రెయినీ ఎస్సైలకు మెడల్స్ అందజేత

తెలంగాణ పోలీస్ అకాడమీలో కార్యక్రమం

పోలీస్ స్కూల్ ఏర్పాటుకు 50 ఎకరాలు

రాబోయే రెండేళ్లలో స్కూల్ నిర్మిస్తాం

స్పష్టం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

సీఎం రిలీఫ్ ఫండ్‌కు 11 కోట్ల విరాళం

చెక్కు అందజేసిన డీజీపీ జితేందర్

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి



తెలంగాణ పోలీస్ అకాడమీలో బుధవారం సబ్ ఇన్?స్పెక్టర్ల మూడో బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్? జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్?రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ శిక్షణలో మెరుగైన ప్రదర్శన చేసిన వారికి సీఎం మెడల్స్ అందించారు. పోలీస్ స్కూల్ ఏర్పాటుకు 50 ఎకరాలు కేటాయిస్తామని, రాబోయే రెండేళ్లలో పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పోలీసు సిబ్బంది పిల్లలు ఒకేచోట చదువుకోవాలని సూచించారు. అంతకుముందు పోలీస్ విభాగం తరఫున 11 కోట్ల 6 లక్షల 83 వేల 571 రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధికి ఉన్నతాధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్, శివధర్ రెడ్డి తదితరులు రేవంత్?రెడ్డికి చెక్?ను అందజేశారు.

**ఆకాంక్షలను నెరవేరుస్తాం..**

గత ప్రభుత్వ హయాంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని, తెలంగాణలో డిసెంబర్ 3న ప్రజాపాలన ఆవిర్భవించిందని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి అన్నారు. కాంగ్రెస్ వచ్చాక 30 వేలకుపైగా ఉద్యోగాలు కల్పించామని, మరో 35 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చామని వెల్లడించారు. కొత్తగా గ్రూప్-1, 2, 3, డీఎస్సీ, పారామెడికల్ సిబ్బంది భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చామని తెలిపారు. టీఎస్‌పీఎస్సీపై నిరుద్యోగులకు ఎలాంటి అనుమానాలు లేవని వ్యాఖ్యానించారు. గతంలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసే పరిస్థితి ఉందని, ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు వరుసగా ఇస్తోందని చెప్పారు.

**గంజాయి, సైబర్ నేరాలపై ఉక్కుపాదం..**

అన్ని నోటిఫికేషన్లు ఒకేసారి ఇస్తే ఇబ్బందవుతుందని చాలామంది వాయిదా వేయాలని కోరారు. గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేసి నిరుద్యోగులకు అనుకూల నిర్ణయం తీసుకున్నాం. సైబర్, గంజాయి నేరాలను ఉక్కుపాదంతో అణచివేయాలి. త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో వ్యసనాలకు తావు లేదు. కులవృత్తులతో పాటు చేతి వృత్తులను బలోపేతం చేస్తున్నాం. వ్యవసాయం దండగ కాదు, పండుగ అని నిరూపించాం. రైతులు ఆత్మగౌరవంతో తల ఎత్తుకునేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయి. 22 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు జమ చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**547 సబ్ ఇన్‌స్పెక్టర్ల పాసింగ్ అవుట్ పరేడ్**

పాసింగ్ అవుట్ పరేడ్‌కు ట్రైనింగ్ పూర్తి చేసుకున్న మొత్తం 547 సబ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. వీరిలో 145 మంది మహిళా ఎస్సైలు, 402 మంది పురుషులు ఉన్నారు. 547 శిక్షణ ఉద్యోగుల్లో 401 మంది సివిల్? ఎస్సైలు ఉన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న 547 మందిలో 472 మంది గ్రాడ్యుయేట్స్?, 75 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్స్ ఉన్నారు. వీరిలో 248 మంది బీటెక్? బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చారు. పాసింగ్ అవుట్ పరేడ్ కమాండర్‌గా మహిళా ఎస్ఐ భాగ్యశ్రీ పాల్గొన్నారు.

# ప్రతి ఎకరానికి రూ.10 వేలు ఇస్తాం..

రైతుల అధైర్యపడొద్దు: చంద్రబాబు

అన్ని విధాల ఆదుకుంటాం

గత ప్రభుత్వ పాపాలే ఇప్పుడు శాపాలయ్యాయి

బెజవాడను ముంచింది జగన్ అండ్ కోనే

ప్రకాశం బరాజ్ ను కూల్చే కుట్ర కూడా వాళ్లదే

కొల్లేరు వరద ప్రాంతాలలో చంద్రబాబు పర్యటన

ఏలూరులో రైతన్నలతో ముఖాముఖి

పోలవరం పూర్తి చేస్తామని హామీ..

ఏలూరు నీలగిరి వార్త ప్రతినిధి

గత వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాలు మనకు ఇప్పుడు శా పాలుగా మారాయని సీఎం చంద్రబాబు ఆరోపించారు. బుడమేరు పట్ల నాటి సర్కారు వహించిన నిర్లక్ష్య ధోరణి విజయవాడకు ముప్పుగా పరిణమించిందని చెప్పారు. ఐదేళ్లలో ఒక్కసారి కూడా బుడమేరు పూడిక తీయలేదని, గండ్లు పూడ్చలేదని విమర్శించారు. దీంతో భారీ వర్షాలకు విజయవాడను కనీవినీ ఎరగని వరద ముంచెత్తిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏలూరు జిల్లాలో వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను నేడు ఆయన పరిశీలించారు. కొల్లేరు పరివాహక ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఆ తర్వాత రోడ్డు మార్గంలో తమ్మిలేరు వరద ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం కొల్లేరు, ఉప్పుటేరు, తమ్మిలేరు వరదలపై అధికారులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు..ఆ తర్వాత ఆయన సీఆర్‌రెడ్డి కాలేజ్ ఆడిటోరియంలో వరదలకు నష్టపోయిన రైతులు, వరద బాధితులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఈ నెల 17వ తేదీలోపు నష్ట పరిహారంపై నిర్ణయం తీసుకుంటామని, వరికి మాత్రం ఎకరానికి రూ. 10 వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఉప్పుటేరుపై రెగ్యులేటర్ నిర్మాణంపై సీరియస్‌గా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.పోలవరం ప్రాజెక్టు తెలుగుదేశం హయాంలో 72 శాతం పూర్తిచేసామని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ పోలవరాన్ని ముంచేసారని సీఎం చంద్ర బాబు మండిపడ్డారు. ఇప్పుడు పోలవరం పూర్తిచేయాలనే ఉద్దేశ్యంతో కేంద్రంతో మాట్లాడి రూ. 12 వేల కోట్లు తీసుకువచ్చా మ న్నారు. త్వరలోనే పోలవరం పనులు మొదలుపెడతామని స్పష్టం చేశారు. వరదలు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముందుగా తీసుకుంటామని, వరదల వలన సాగునీటి సంఘాల ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, త్వరలోనే అవి వస్తాయని తెలిపారు. శనివారపుపేట కాజ్‌వే స్థానంలో వంతెన నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరు చేస్తున్నానని, పెదపాడు మండలంలో లోయేరు వాగు మరమత్తులు చేపడతామని చెప్పారు. వరదల వలన నష్టపోయిన అందరినీ ఆదుకుంటామని స్పష్టం చేశారు. తాను, తన మిత్రుడు పవన్ కళ్యాణ్, బీజేపీలు (కూటమి ప్రభుత్వం) సుపరిపాలన అందిస్తామని, కౌలు రైతుల ఖాతాల్లోకి నేరు ఇన్ పుట్ సబ్సీడీ వేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**బెజవాడను ముంచింది జగన్ అండ్ కో నే**

గతంలో బుడమేరుకు గండ్లు పడితే వైసీపీ ప్రభుత్వం పూడ్చలేదని విమర్శించారు. బుడమేరు వాగు పరిధిలో గత ప్రభుత్వం అక్రమార్కు లను ప్రోత్సహించిందని, అక్రమ కట్టడాలకు తప్పుడు దారిలో అనుమతులిచ్చిందని వివరించారు. కుండపోత వర్షాలు, వరదలకు వాతావరణ మార్పులు కారణమని చెప్పారు. అయితే, ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వరదల ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు.

**ఆ బోట్లు వాళ్లవే..**

ఎన్నికల్లో ఓడించిన ప్రజలపై కక్ష తీర్చుకునే వైపుగా వైసీపీ నాయకులు పోతున్నారని చంద్రబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. కృష్ణా నదిలో వదిలిపెట్టిన నాలుగు బోట్లు వైసీపీ వాళ్లవేనని చెప్పారు. ప్రకాశం బ్యారేజీని ధ్వంసం చేయడానికి ఆ పార్టీ వాళ్లు ఉద్దేశపూర్వకంగానే వాటిని నదిలో వదిలిపెట్టారని వివరించారు. ఆ బోట్లపై వైసీపీ రంగు ఉందన్న విషయం గుర్తుచేశారు. ఒకదానిని మరొకటి చైన్లతో కట్టి నదిలో వదిలి పెట్టడంతో అవి బ్యారేజీ గోడలను ఢీ కొట్టాయని, ఇప్పటికీ వాటిని బయటకు తీయడానికి అధికారులు శ్రమిస్తూనే ఉన్నారని చంద్రబాబు తెలిపారు.ఆ బోట్లను ఇసుక అక్రమ రవాణాకు ఉపయోగించే వారని ఆరోపించారు. వైసీపీ లీడర్ జగన్ ఇప్పుడు మాట్లాడుతూ.. ఆ బోట్లు టీడీపీ వాళ్లవేనని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. ప్రకాశం బ్యారేజీని కూల్చాలని కుట్ర చేశారని, దీని వెనక రాజకీయ లింకులు లేకుంటే ఒక్క నిమిషంలో నిందితులను ఏం చేయాలో అది చేసే వాడినని వివరించారు. రౌడీలు, గూండాలను తాను ఎన్నడూ సహించలేదని, సామాన్యులకు ఇబ్బంది కలిగించే వారిపట్ల తానెప్పుడూ కఠిన వైఖరినే అవలంబించానని చంద్రబాబు గుర్తుచేశారు.

# గోదావరి ఉధృతితో లంక గ్రామాల విలవిల



నాటు పడవలపై

అధికారుల ఆంక్షలు

ఎటూ వెళ్లే దారిలేక

ప్రజల ఆందోళన

కోనసీమ,నీలగిరి వార్త ప్రతినిధి

వశిష్ఠ గోదావరికి వరద ప్రభావం మళ్లీ పెరిగింది. భద్రాచలం వద్ద నీటిమట్టం పెరగడంతో ధవళేశ్వరంలో రెండవ ప్రమాద హెచ్చరిక ప్రకటించారు. వరద నీరు దిగువకు రావడంతో గోదావరి ప్రమాద స్థాయిలో ప్రవహిస్తోంది. వరద మరింత పెరిగే అవకాశం ఉందని నది పరీవాహక గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లంక గ్రామాల్లోకి పూర్తిగా వరద నీరు చేరకపోయినా ఇప్పటికే లంక గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. నెల రోజుల వ్యవధిలో రెండు సార్లు వరదలు లంక గ్రామాలను చుట్టుముట్టాయి. గోదావరి ఉధృతి క్రమంగా పెరుగుతుండటంతో కోనసీమ పరిధిలోని గోదావరి తీర లంక గ్రామాలు ముంపుతో అల్లాడుతున్నాయి. వరద ఉధృతి దృష్ట్యా అధికారులు నాటు పడవల రాకపోకలపై ఆంక్షలు విధించడంతో లంక గ్రామాలకు వెళ్లేవారికి, లంక గ్రామాల నుంచి ఇవతలి తీరానికి వచ్చే వారికి ఇబ్బందులు పెరిగాయి. బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు. దీంతో గోదావరి తీరంలోని లంక గ్రామాల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. లంకల్లో పంట పొలాలున్నవారు, పాడిపశువులున్నవారు వెళ్లటానికి మార్గం లేక ఇబ్బందులు పడుతున్నారు. కోనసీమలో భాగమైన ఆచంట మండలం పరిధిలోని అయోధ్యలంక, పుచ్చల్లంక, గ్రామాల వద్ద గంటగంటకూ గోదావరి మట్టం పెరుగుతుండటంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. నిత్యావసర వస్తువులు కావాలన్నా గోదావరి దాటి రావాల్సి ఉండటంతో ప్రజలు ఇబ్బందులపాలవుతున్నారు.గోదావరి దాటి రావాలంటే వీరికి నాటు పడవలే దిక్కు..గోదావరి పెరుగుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా గోదావరిలో పడవలు తిరగకుండా రాకపోకలు నిషేధించటంతో లంక గ్రామాలకు బయటి ప్రపంచంతో రాకపోకలు నిలిచిపోయాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రాంతంలో పలు లంక గ్రామాలను వరదనీరు చుట్టుముట్టింది. గోదావరి మధ్యలో ఉన్న లంక గ్రామాల ప్రజలు బయటకు రావడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. రాజోలు నున్నవారి బాడవ, మెకనపాలెం ప్రాంతాలు వరదలో చిక్కుకున్నాయి. సఖినేటిపల్లి లంక కాజ్ వే, పుర్తిగా నీట మునగడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగతోంది. అత్యవసర పనులు ఉన్నవారు మోకాళ్ల లోతు నీళ్లలో నుంచి నడుచుకుంటూ ప్రమాదకర స్థితిలో కాజ్ వే దాటుతున్నారు. వీటితో పాటు ఉభయ గోదావరి జిల్లాల సఖినేటిపల్లి- నరసాపురం రేవు లోకి వరద నీరు పోటెత్తడంతో పంటు ప్రయాణం నిలిపివేశారు.



NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ



వంగి వంగి దండాలు పెట్టే రోజుల్లో సివంగిలా గర్జించింది. ఆమె కొంగు నడుముకు చుడితే దొరతనం తోక ముడిచింది. దొరను ఢకొన్న ధీర ఆమె. నడీడులో గడీలను గడగడలాడించింది. ఎత్తిపట్టిన చేతిలో ఎర్రజెండా అయింది. ఆమె ఎవరో కాదు. మధ్య యుగాల నాటి భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సమర శంఖం పూరించిన వీరనారి చాకలి ఐలమ్మ. ఆశయమే ఆశగా శ్వాసించింది. సాహసంతోనే సహవాసం చేసింది. తెలంగాణ వీరోచిత సాయుధ రైతాంగ పోరాటానికి ఆమె నాంది పలికింది. భూమి కోసం, నిజాం నిరంకుశ పాలనలో దోపిడికి వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన విరోచిత పోరాటమే ఆమెకు చరిత్రలో సమున్నత స్థానం కల్పించింది.అది 1944వ సంవత్సర కాలంలో పేద రైతులను భూముల నుంచి తొలగించడం, రైతులు పండించుకున్న పంటలను భూస్వాములు, దేశ్‌ముఖ్‌ల గూండాలు దౌర్జన్యంగా కోసుకెళ్లడం, అడ్డుకున్న రైతాంగాన్ని చితకబాదడంతో పాటు, అత్యంత క్రూరమైన వెట్టిచాకిరి అమలు జరుగుతున్న రోజులవి. అణగారిన కులాల వారందరూ దొరల పొలాల్లో వెట్టిచాకిరి చేయాలి. అంతటి క్రూరమైన పరిస్థితులను ఎదిరించిన ధీర వనిత చాకలి ఐలమ్మగా పిలవబడే చిట్యాల ఐలమ్మ వరంగల్

**జిల్లా రామవర్తి మండలం కృష్ణాపురం గ్రామంలో 1895లో పుట్టింది. ఆ గ్రామానికి దగ్గరలోనే పాలకుర్తిలో ఐలమ్మకు 13వ ఏట పెళ్లి అయింది.**

ఆమెకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె. ఆర్థికంగా వెనకబడిన కుటుంబం.ఐలమ్మ చిన్నతనం నుండే చురుకుగా ఉండేది. పుట్టింది పేద రజక కుటుంబంలో కనుక తల్లిదండ్రులకు చేదోడు, వాదోడుగా నిలిచేది. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన పోరులో మమేకమైంది. భూమి లేకపోతే జీవితం లేదని రక్త తర్పణం చేసిన బందగి దారిలో నడిచింది. పోరు దారిలో అయినవాళ్లను పోగొట్టుకొని అందరికీ అయినదానిలా నిలిచింది. సంఘంలో చేరితే సంగతి చెప్తానన్న దొరకు ఏ గతీ లేకుండా చేసింది. 'బాంచెన్%ా%నీ కాల్మొక్తా' అన్న జనం చేత బందూకు పట్టించింది. వెట్టిచాకిరీ చేసేవారు అలగా జనం కాదు, సహస్ర వృత్తులు చేసే సకల జనం అని చాటి చెప్పింది. అదనుకోసం చూస్తున్న విస్నూర్ దొర, ఐలమ్మ పొలంలో పంట చేతికొచ్చే సమయానికి ఆ పంట తనకే చెందుతుందని, పండిన పంటను తీసుకు రావాల్సిందిగా భూమిపైకి గూండాలను పంపాడు. సంఘం నాయకులు ఐలమ్మ పంటను కాపాడడానికి జనాన్ని సమీకరించారు. దీంతో గూండాలు కాలికి బుద్ధి చెప్పారు. ఐలమ్మ సంఘపోళ్ల అండతో గూండాలను తరిమికొట్టి తన పంటను ఒడువుగా ఇంటికి చేర్చింది.ఐలమ్మ ధిక్కారాన్ని విస్నూర్ దేశ్‌ముఖ్ సహించలేక పోయాడు. ఆమెపై అక్రమ కేసులు బనాయించాడు. ఈ పోరాట క్రమంలో ఓ కొడుకును పోగొట్టుకుంది. మరో ఇద్దరు కొడుకులు, భర్త జైలు పాలయ్యారు. నల్లగొండలోని జైలులో వారిని కలిసేందుకు ఐలమ్మ ఒంటరిగా 100 కి.మీ. కాలినడకన వెళ్లి వచ్చేది. భర్త, కుమారులను సైతం అకారణంగా జైల్లో పెట్టి చిత్రహింసలకు గురిచేశారు. అయినా ఐలమ్మ ధైర్యంగా పోరాడింది. ఎంతో మంది యువకులను చైతన్యపరచి కార్యకర్తలుగా, వాలంటీర్లుగా తయారు చేసింది. అదే ప్రాంతంలో పనిచేసిన భీంరెడ్డి నర్సింహారెడ్డి, చాకిలం యాదగిరిరావు, కట్కూరి రామచంద్రారెడ్డి, ఆరుట్ల రమాచంద్రారెడ్డి, నల్ల నర్సింహులు, మల్లు స్వరాజ్యం, మద్దికాయల ఓంకార్ లాంటి వాళ్లతో కలసి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి పూర్తిగా అంకితమైంది. ఐలమ్మ ఏ గడీ మీద ఏ రాత్రి విరుచుకు పడనుందోనని నిద్రలేని రాత్రులు గడిపారు.ఐలమ్మ చేసిన పోరాటం ఆ గ్రామంలోని వారిని, ఇంకా చుట్టుపక్కల గ్రామాలైన బమ్మెర దర్దాపల్లి, పల్మాడి, మల్లపల్లి, ముత్తారం, వావిలాల మొదలైన గ్రామాల్లో ప్రజలను ఎంతగానో ఉత్తేజపరిచింది.

# అంధుల కోసం తొలి బ్రైలీ ఏసి రిమోట్.. ఎల్‌జి ఆవిష్కరణ




**న్యూఢిల్లీ :**

అంధుల కోసం పరిశ్రమలోనే తొలి సారి ఎసి రిమోట్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ వెల్లడించింది. అంధులకు మద్దతునివ్వడానికి దీన్ని రూపొందించినట్లు ఆ సంస్థ ఉన్నతాధికారి యంగ్మిన్ హ్వాంగ్ తెలిపారు. దీంతో వారు ఎసి సులభంగా ఆపరేట్ చేయవచ్చని పేర్కొన్నారు. అంధుల సమాజానికి సాధికారత కల్పించే దిశగా తీసుకున్న చర్యకు ఇది నిదర్శనమని ఎల్‌జి ఇండియా ఎయిర్ కండీషనర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంజరు చిత్కారా తెలిపారు.

# సింగపూర్‌లోనూ ఫోన్‌పే యుపిఐ సేవలు

**న్యూఢిల్లీ :**

సింగపూర్‌లోను తన యుపిఐ చెల్లింపులను అందుబాటులోకి తెచ్చినట్లు ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే వెల్లడించింది. ఇందుకోసం అక్కడి లిక్విడ్ గ్రూప్‌తో తాము భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నామని ఫోన్‌పే మంగళవారం ప్రకటించింది. దీంతో భారతీయ సందర్శకుల ప్రధాన విహార కేంద్రమైన సింగపూర్‌లో విస్తారంగా ఉన్న లిక్విడ్ గ్రూప్ మర్చంట్ల వద్ద తమ వినియోగదారులు ఫోన్‌పే యాప్‌ను ఉపయోగించుకుని, స్కాన్ చేసి, చెల్లించేందుకు పర్యాటకులకు వీలు కల్పిస్తుందని ఫోన్ పే ఇంటర్నేషనల్ పేమెంట్ విభాగం హెడ్ రితేశ్ పారు తెలిపారు.



# వసాయి విరార్ సిటీ కార్పొరేషన్‌కు 40 ఓలెక్ట్రా బస్సులు



**హైదరాబాద్ :**

వసాయి విరార్ సిటీ కార్పొరేషన్ (వివిసిఎంసి)కు 40 విద్యుత్ బస్సులను అందించినట్లు ఓలెక్ట్రా గ్రీన్‌టెక్ సంస్థ వెల్లడించింది. డిజైన్ ఖరారు చేసిన నెల రోజుల్లోపే వీటిని అందించినట్లు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇది తమ సరఫరా చేసే సామర్థ్యాన్ని నిరూపించుకున్నట్లయ్యిందని పేర్కొంది. 2024 జనవరి 24న బస్సుల సరఫరాకు వివిసిఎంసితో ఒప్పందం చేసుకున్నట్లు ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ సిఎండి కెవి ప్రదీప్‌త ఎలిపారు. తమ గమనంలో ఇదో మైలు రాయి అని అన్నారు. ఈ 40 బస్సులు 4.2 కోట్ల కిలోమీటర్లకు పైగా ప్రయాణించి.. 93 లక్షల లీటర్ల డీజిల్‌ను ఆదా చేయడంతోపాటు 25,000 టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించనున్నాయన్నారు.

# ఎల్‌ఐసి నూతన ప్రీమియంలో 35% వృద్ధి

## ఆగస్టులో రూ.19,309 కోట్లుగా నమోదు

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) నూతన ప్రీమియం వసూళ్లలో దూసుకుపోతుంది. ప్రస్తుత ఏడాది ఆగస్టులో 35.10 శాతం వృద్ధితో రూ.19,309.10 కోట్ల నూతన వ్యాపార ప్రీమియంను వసూలు చేసింది. 2023 ఇదే నెలలో రూ.14,292.53 కోట్ల ప్రీమియం నమోదయ్యింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ వెల్లడించిన గణంకాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఐదు మాసాల్లో ఎల్‌ఐసి నూతన వ్యాపార ప్రీమియం 27.73 శాతం పెరిగి రూ.95,180.63 కోట్లకు పెరిగింది. ఇంతక్రితం ఏడాది ఇదే కాలంలో రూ.74,516.31 కోట్లుగా చోటు చేసుకుంది. 2024 ఆగస్టులో వ్యక్తిగత ప్రీమియం సెగ్మెంట్‌లో 4.60 శాతం వృద్ధితో రూ.5,047.36 కోట్ల వ్యాపారం నమోదు చేసింది. 2023 ఇదే నెలలో రూ.4,825.52 కోట్ల ప్రీమియం నమోదయ్యింది. ఈ ప్రభుత్వ రంగ బీమా సంస్థ గడిచిన ఆగస్టులో 4.45 శాతం తగ్గుదలతో 16.36 లక్షల కొత్త పాలసీలను జారీ చేసింది. 2023 ఇదే నెలలో 17.12 పాలసీలను విక్రయించింది. 2024-25 తొలి ఐదు మాసాల్లో 3.65 శాతం వృద్ధితో 68.35 పాలసీల అమ్మకాలు చేసింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో 65.95 లక్షల పాలసీలను విక్రయించింది.




NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ఏటా 32వేల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్

## రూ.50 కోట్ల పెట్టుబడులు

## రీసస్టెయినిబిలిటీ, షార్ప్ వెంచర్స్ ఒప్పందం

**హైదరాబాద్ :**

ప్రతీ ఏడాది 32,000 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయాలని నిర్దేశించుకున్నట్లు రీసస్టెయినిబిలిటీ (ఇంతక్రితం రాంకీ) వెల్లడించింది. ఇందుకోసం షార్ప్ వెంచర్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నటు రీసస్టెయినిబిలిటీ ఎండి, సిఇఒ మసూద్ మల్లిక్ తెలిపారు. దీనికి సంబంధించి మంగళవారం హైదరాబాద్‌లో షార్ప్ వెంచర్స్‌కు చెందిన మరికో లిమిటెడ్ ఛైర్మన్ హర్ష్ మారివాలాతో ఒప్పందం కుదర్చుకున్నారు. ఈ సందర్భంగా మసూద్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ పైలట్ ప్రాజెక్టును తొలుత హైదరాబాద్, చత్తీస్‌ఘడ్‌లోని రాయిపూర్‌లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందుకోసం తొలి దశలో రూ.50 కోట్ల పెట్టుబడులు పెడుతున్నామన్నారు. ప్రతీ ఏడాది 32వేల టన్నుల ప్లాస్టిక్‌ను రీసైక్లింగ్ చేయడం ద్వారా 15,000 టన్నుల కార్బన్‌డైఆక్సైడ్‌ను తగ్గించాలని నిర్దేశించుకున్నామన్నారు. కృత్రిమ మేథా (ఎఐ) టెక్నాలజీతో ఏర్పాటు చేస్తున్న ఈ ప్లాంట్లలో రకరకాల ప్లాస్టిక్ వ్యర్థాలను నాణ్యతపరంగా వేరు చేయనున్నామని.. అనంతరం రీసైకిల్ చేయనున్నామన్నారు. వచ్చే మూడు నుంచి ఐదేళ్లలో రూ.100 కోట్ల పెట్టుబడులు చేయడం ద్వారా 10 లక్షల టన్నుల ప్లాస్టిక్‌ను రీసైకిల్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.



# అంజనీపుత్ర ఆధ్వర్యంలో అన్నదానం..





**నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ అనిల్ భగత్:**

అంజనీపుత్ర సేవలు ఆదర్శనీయం అని మంచిర్యాల పట్టణమున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య అన్నారు. అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఉప్పాలయ్య పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య, అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్ మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని ప్రజలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర ఎండీ పిల్లి రవి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు ఎస్.కిషన్, సదానందం, ఇతర డైరెక్టర్ లు జిల్లాలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయంకు ఐలమ్మ పేర్లు పెట్టడం అభినందనీయం

**తిరుమలగిరి నీలగిరి వార్త ప్రతినిధి**

తిరుమలగిరి మండల కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులోని మహిళా యూనివర్సిటీకి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీర వనిత చాకలి ఐలమ్మ పేరు పెట్టడం గర్వకారణం,చరిత్రలో లిఖించబడిన విషయం అని అన్నారు. ఆమె పేరు పట్ల సీఎం రేవంత్ రెడ్డికి నిండుగా ధన్యవాదాలు తెలుపుతున్న అని అన్నారు. తెలంగాణలో ఉన్న బడుగు బలహీన వర్గాలను గౌరవించే విధంగా ఆ నిర్ణయం ఉందని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో కొంగు నడుముకు కట్టుకొని కొడవలి పట్టుకుని భూస్వాములకు ఎదురొడ్డి పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. మంగళవారం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సభలో ఉన్న రాష్ట్ర మంత్రి వర్గాన్ని ఒప్పించి చాకలి ఐలమ్మను గౌరవించి ఆమె మనుమరాలికి మహిళా కమిషన్ లో సభ్యులుగా ఇవ్వడం గర్వకారణం అన్నారు.గత ప్రభుత్వం ప్రగతి భవన్ అని విర్రవీగిన బీ.ఆర్.ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జ్యోతి బా పూలే గా నామకరణం చేసిందని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గం లోని బిక్కేరు వాగు నుండి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుకను తరలించబోమని ఇందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కి తాను వినతిపత్రం అందజేస్తానని అన్నారు ,ప్రభుత్వ అవసరాల కోసం ఇతర కార్యక్రమాల కోసం తప్ప అక్రమంగా ఇసుకను మాత్రం తరలించబోమని ఆయన అన్నారు, అలాగే తిరుమలగిరి మండల కేంద్రంలో ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న విద్యార్థుల ప్రజల కోరిక మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభించానని చెప్పారు, అలాగే నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు త్వరలోనే శ్రీరామ్ సాగర్ జలాలను రప్పించడం కోసం తన శక్తివంతం లేకుండా కృషిచేసి రైతాంగానికి సాగునీరు అందిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ మున్సిపల్ చైర్పర్సన్ చాగంటి అనసూయ రాములు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి రాజయ్య సంకేపల్లి కొండల్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్ మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య బత్తుల శ్రీనివాస్ ఫతేపురం సుధాకర్ ఎండి ఆఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## వరదల్లో ఉన్న ప్రజలను వదిలి జైలులో పరామర్శలా

### జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**అమరావతి,నీలగిరి వార్త ప్రతినిధి**

వర్షాలు, వరదలతో ఏపీ ప్రజలు అల్లాడుతుంటే వైసీపీ అధినేత వైఎస్ జగన్ రాజకీయాలు చేస్తున్నారని ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ కార్యాలయంలో ఆయన బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. విజయవాడ వాసులు 12 రోజులుగా వరదలో బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తే వారిని పరామర్శించకుండా జైలులో ఉన్న మాజీ ఎంపీ నందిగాం సురేష్‌ను పరామర్శించడం సిగ్గుచేటని అన్నారు. బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చునే వాళ్లకు ప్రజల కష్టాలు ఏం తెలుస్తాయని ఆరోపించారు. ప్రజలు కష్టాల్లో ఉంటే జగన్‌కు రాజకీయాలు కావాల్సి వచ్చిందా అంటూ నిలదీశారు.వరద బాధితులను కనీసం 20 నిమిషాలపాటు కూడా పలకించ లేదని, జైలులో ఉన్న వ్యక్తి కోసం బెంగళూరు నుంచి గుంటూరు జైలుకు వచ్చి సమయం కెటాయించడం శోచనీయమన్నారు. జనాలు కష్టాల్లో ఉన్నప్పుడు ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. వైసీపీ హయాంలో కడప జిల్లా పింఛా, అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి వంద మంది వరకు చనిపోతే ఇప్పటివరకు జగన్‌ను ఒక్క పైసా అందించలేదని ఆరోపించారు.

# జనరల్ మజ్దూర్ క్రమబద్ధీకరణలో తీవ్ర అన్యాయం.

## ఆవేదన చెందుతున్న 12 వేల మంది కార్మికులు..



సింగరేణి కంపనీ లో ఇటీవల జనరల్ మజ్దూర్' గా లేఖలు అందుకున్న కార్మికులు తమకు అన్యాయం జరిగిందని ఆవేద చెందుతున్నారు. క్రమబద్ధీకరణ జనవరి నుంచి కాకుండా సెప్టెంబర్ నుంచి అమలు చేయడం వలన తమకు అన్యాయం జరిగినట్లు వారు వాపోతున్నారు. సింగరేణి యాజమాన్యం గత ఏడాది (2023 క్యాలండర్ సంవత్సరం) లో 190 మాస్టర్లు భూగర్గ కార్మికలు, 240 మాస్టర్లు నిండినా సర్ఫెస్ బదిలీ వర్కర్ కార్మికులను బెల్ట్ వ్యాప్తంగా 2364 మంది కార్మికులను జనరల్ మజ్దూర్ లుగా మార్చింది. అయితే ఇందులో కార్పొరేట్ లో 25, కొత్తగూడెంలో 17, ఇల్లందులో 9, మణుగూరులో 21, భూపాల పల్లిలో 476, రామగుండం 1టోవ ఏరియాలో 563, రామగుండం 2వ ఏరియాలో 50, రామగుండం 3వ ఏరియాలో 240, శ్రీరాంపూర్ ఏరియాలో 563, మందమర్రి ఏరియాలో 299, బెల్లంపల్లిలో 9 మంది కార్మికులు జనరల్ మజ్దూర్ లుగా మారిన వారిలో ఉన్నారు. అయితే ఈ కార్మికులకు జనవరి 1 నుంచి కాకుండా సెప్టెంబర్ 1 నుంచి అమలు చేయడం వలన వీరు ఆర్దికంగా నష్టపోతున్నారు. వాస్తవానికి జనవరి నుంచి రావల్సిన ఇంక్రి మెంట్ ఎనిమిది నెలల ఆలస్యంగా అందుకుంటున్నారు. అంతేకాకుండా 7 యేండ్ల (భూగర్బ) కార్మికులు, 8 ఎండ్లకు ( సర్ఫేస్) వచ్చే "స్లా " ప్రమోషన్ కూడా అన్యాయం జరుగుతుంది. అంతర్గత ప్రమోషన్లులో కూడా ఈ ఎనిమిది నెలల ప్రభావం ఉంటుంది. ఇలా అనేక విధాలుగా నష్టం ఉంది కాబట్టి క్రమబద్ధీకరణను సెప్టెంబర్ నుంచి కాకుండా జనవరి నుంచి అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారు.

### జనరల్ మజ్దూర్ అంటే ఎవ్వరూ?

135 ఏండ్ల సింగరేణి చరిత్రలో వర్క్ నామ్స్ లేని డిజిగ్నేశన్ గా జనరల్ మజ్దూర్ చెప్పవచ్చు. కేవలం అటెండర్ కంటే తక్కువ స్థాయి అని మాత్రమే ఉంది. కానీ వీరు ఏమి చెయ్యాలని, వీరి పని విధానం ఏమిటి అని స్పష్టంగా ఎక్కడ లేదు. అందుకే వెట్టి చాకిరితో బానిస బతుకు వెళ్లదీస్తున్నారు అని చెప్పవచ్చు. చివరికి కోల్ కట్టర్, టెన్ డాల్, సపోర్ట్ మెన్ దాక అన్ని పనులకు జనరల్ మజ్దూర్ కార్మికులనే వాడుకుంటారు. గత కొన్ని ఏండ్లుగా కంపనీ లో "ఫ్యాన్ "ఖాళీలను కంపనీ భర్తీ చేయడం లేదు, చివరికి ఆ పనులు చేస్తూ అధికారులకు సేవ చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. అంతే కాకుండా టబ్బుల్లో ఇసుక, ఇటుక, రూఫ్ బొట్లు రాళ్ళను కూడా నింపి గనిలోకి పంపాలి. చివరికి అన్ని పనులకు అందరివాడుగా జనరల్ మజ్దూర్ కార్మికుల జీవితాలు మిగిలాయి. ఇంతా చేసినా యాక్తింగా రాస్తున్నారా అంటే? లేదు.

### టేండాల్ వీరికి తేడా ఏమిటి ?

జనరల్ మజ్దూర్ కు వర్క్ నాంస్ లేక పోవడంతో ఏమి పనిచేయాలి అనే ప్రశ్న అప్పుడప్పుడు ఉత్పన్నం అవుతుంది. టేండాల్ ఏమి పని చెయ్యాలి? జనరల్ పని ఏమిటి అనే వివాదాలు కంపనీ లో చాల సార్లు నెలకొన్నాయి. ఒకానొక దశలో మందమర్రి ఏరియా కె.కె 5 గనిలో సమ్మెకు కూడా ఈ సమస్య దారితీసింది. అప్పుడు కంపనీ లో బలంగా ఉన్నా సింగరేణి కార్మిక సమాఖ్య నాయకుడు మాదిరెడ్డి సమ్మిరెడ్డి అలియాస్ (రమాకాంత్, అశోక్) ఈ సమస్యను పరిష్కరించి సర్దుబాటు చేసారు. 5 కిలోల కంటే తక్కువ బరువును జనరల్ మజ్దూర్ లు మోయాలని అంతకంటే ఎక్కువ బరువు ఉంటే టేండాల్ తీసుకెళ్ళాలని అప్పటి తీర్పు సారాంశం. కానీ ఇప్పుడు అన్ని పనులకూ జనరల్ మజ్దూర్ కార్మికులే దిక్కయ్యారు. సింగరేణి కంపనీ ఇప్పటికైనా క్రమబద్ధీకరణ తేదీ మార్చి న్యాయం చెయ్యాలని జనరల్ మజ్దూర్ కార్మికులు కోరుతున్నారు. అలాగే జనరల్ మజ్దూర్ ల డిజిగ్నేషన్ కు ఇప్పటికైనా వర్క్ నామ్స నిర్ణయం చెయ్యాలని లేక పోతే ఇది ఎప్పటికైనా పారిశ్రామిక వివాద అంశంగా మిగిలిపోనున్నట్లు కనిపిస్తుంది.



**పోతుల పరంధాం కుమార్**
**సీనియర్ జర్నలిస్టు**
**9705346713**

# ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ కథ కంచికేనా..?

### దేశమంతా ప్రతికూలం, ఆంధ్రప్రదేశ్‌లో అనుకూలం..

### 42 పార్లమెంట్ స్థానాల్లో 41 సీట్లను కాంగ్రెస్ కైవసం..

### పదేళ్లలో మళ్లీ బలమైన పార్టీగా కాంగ్రెస్ : కంచర్ల నాగేశ్వరరావు గౌడ్

**బ్యూరో ఇంచార్జ్ : నీలగిరి వార్త**

ఆంధ్రప్రదేశ్ అంటే కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అన్న పేరు



ఉండేది.ఎమర్జెన్సీ అనంతరం జరిగిన ఎన్నికల్లో దేశమంతా ఓటర్లు కాంగ్రెస్‌పై కన్నెర్ర చేస్తే,తెలుగు ప్రజలు మాత్రం ఆ పార్టీకి బ్రహ్మరథం పట్టారు.అలా దాదాపు నాలుగున్నర దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని పాలించి,ఎంతో ప్రజాదరణ పొందిన ఆ పార్టీ నేడు రాష్ట్రంలో తన ఉనికిని కాపాడుకోవడానికి కష్టపడుతోంది.కొత్త రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్‌లో వరుసగా రెండు ఎన్నికల్లో కనీసం ఖాతా కూడా తెరవలేని దుస్థితికి వచ్చింది. చాలాచోట్ల నోటా కంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు తక్కువ ఓట్లు వచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా నోటాకు 1.28 శాతం ఓట్లు వస్తే.. కాంగ్రెస్ పార్టీకి 1.17 శాతం ఓట్లు వచ్చాయి.ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని గతంలో ఎంతగానో ఆదరించేవారు.1955లో ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది.ఆ తర్వాత రెండేళ్లకు (1957లో) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంత అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించింది.అలా,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మూడు దశాబ్దాల పాటు ఆ పార్టీ ఏకఛత్రాధిపత్యం కొనసాగింది.

**దేశమంతా ప్రతికూలం, ఆంధ్రప్రదేశ్‌లో అనుకూలం...**

ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో 1975-77 మధ్య దేశంలో ఎమర్జెన్సీ విధించారు.దాని పై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి.ఎమర్జెన్సీ ఎత్తివేసిన తర్వాత 1977లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం చవిచూసింది.ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాత్రం పూర్తి భిన్నమైన తీర్పు ఇచ్చారు.రాష్ట్రంలోని మొత్తం 42 పార్లమెంట్ స్థానాల్లో 41 సీట్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. అంతేకాదు,1978లో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.దేశమంతా ఇందిరను తీవ్రంగా వ్యతిరేకిస్తూ కాంగ్రెస్‌ను ఓడిస్తే,తెలుగు ప్రజలు మాత్రం బ్రహ్మరథం పట్టారు. ఆ ఎన్నికల్లో మొత్తం 294 స్థానాలకు గాను,290 చోట్ల కాంగ్రెస్ (ఇందిర కాంగ్రెస్) బరిలో నిలవగా 175 స్థానాలు గెలుచుకుంది.అలాగే,1980లో జరిగిన ఎన్నికల్లోనూ ఇందిరకు బహుమానం ఇచ్చారు. ఆ ఎన్నికల్లో ఆమె ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయబరేలీతో పాటు, ఆంధ్రప్రదేశ్‌లోని మెదక్ (ప్రస్తుతం తెలంగాణలో ఉంది) లోక్‌సభ స్థానం నుంచి కూడా పోటీ చేశారు. రాయబరేలీలో ఆమెకు కేవలం ఏడు వేల ఓట్ల మెజార్టీ రాగా,మెదక్‌లో 2 లక్షలకు పైగా ఆధిక్యం వచ్చింది.ఇందిర రాయ్‌బరేలీని వదులుకుని మెదక్ నుంచే ప్రాతినిధ్యం వహించారు.కాంగ్రెస్ ఎంపీల్లో ఇప్పటి వరకు అత్యధిక మెజార్టీ సాధించింది కూడా తెలుగు వ్యక్తే.నంద్యాల లోక్‌సభ స్థానానికి 1991లో జరిగిన ఉప ఎన్నికల్లో మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు 5.8 లక్షల మెజార్టీతో అఖండ విజయంసాధించారు.అప్పట్లో కాంగ్రెస్ పార్టీకి తెలుగు నేల పై ఎంతటి క్రేజ్ ఉండేదో చెప్పేందుకు ఆ ఫలితాలు చక్కని ఉదాహరణలు..

**విభజన తెచ్చిన కష్టాలు...**

రాష్ట్ర విభజన అంశం సీమాంధ్ర ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా దెబ్బ కొట్టింది.మునుపెన్నడూ లేనంత స్థాయిలో ఘోరమైన పరాభవాన్ని 2014 ఎన్నికల్లో ఆ పార్టీ చవిచూసింది. నవ్యాంధ్ర రాష్ట్రంలోని మొత్తం 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఒక్క సీటు కూడా సాధించకపోగా,150 పైగా అసెంబ్లీ స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయింది.ఎన్టీఆర్ ప్రభంజనం సమయంలోనూ కాంగ్రెస్‌కు ఇంతటి గడ్డు పరిస్థితి ఏర్పడలేదు.

**విధేయులూ హ్యాండిచ్చారు..**

అనేక మంది మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు 2014 ఎన్నికలకు ముందే టీడీపీ, బీజేపీ,వైసీపీలలో చేరిపోయారు.వెళ్లిన నేతలను తిరిగి వెనక్కి రప్పించేందుకు అధినాయకత్వం ఎన్నో ప్రయత్నాలు చేసినా ఒకరిద్దరు మాత్రమే వచ్చారు.2019 ఎన్నికల్లోగా పార్టీ తిరిగి పుంజుకుంటుందన్న ఆశాభావం కొందరు సీనియర్ నాయకుల్లో ఉండేది.కానీ, ఇటీవలి పరిణామాలు చూస్తే వారిలోనూ నమ్మకం సన్నగిల్లినట్టు కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా పేరున్న కిశోర్ చంద్రదేవ్,కోట్ల సుర్యప్రకాశ్ రెడ్డి,పనబాక లక్ష్మి,నాదెండ్ల మనోహర్ లాంటి సీనియర్ నేతలు కూడా ఇటీవల పార్టీని వీడటమే అందుకు నిదర్శనం.తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసిన చిరంజీవి పేరుకు పార్టీలోనే ఉన్నా,చాలా కాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఆశలేదు.కానీ,మరో అయిదు పదేళ్లలో మళ్లీ బలమైన పార్టీగా మారే అవకాశాలు చాలా పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా రాష్ట్ర మీడియా కన్వీనర్ కంచర్ల నాగేశ్వరరావు గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.



Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

## ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలి: ఎస్సై నరేష్





**జహీరాబాద్ నీలగిరి వార్త 11:**
ఝరాసంగం మండల్ కుప్పానగర్ గ్రామంలోని పోచమ్మ ఆలయం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముగింపు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఝరాసంగం ఎస్ఐ నరేష్, సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మల్లికార్జున పాటిల్ తో కలిసి ముగింపు పూజాలో పాల్గొన్నారు. గణేష్ ముగింపు ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని యువతకు ఎస్ఐ సూచించారు. నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని ఎస్ఐ నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ కోర్టులోని గణపయ్య నేడే నిమజ్జనం

**హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు11):**



హయత్ నగర్ కోర్టులో వినాయక చవితి పండుగ సందర్భంగా హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ నేతృత్వంలో నెలకొల్పిన లంబోదరుడికి ఐదు రోజులుగా ఘనంగా పూజలు అందు కుని నేడు గంగమ్మ చెంతకు చేరబోతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో న్యాయవాదులు అందరూ ఆదిక సంఖ్యలో పాల్గొన్ని తీర్థ ప్రసాదాలని స్వీకరించి నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొనాలన్ని ఆయన కోరారు.

## గణేష్ నిమజ్జనా ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు



**నీలగిరి వార్తల్లారెడ్డి:**
మండల కేంద్రంలోనిలోని పెద్ద చెరువులో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లును, పరిసర ప్రాంతాలను సందర్శించిన డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్డిఓ మన్నే ప్రభాకర్, సిఐ రవీందర్ నాయక్ , తహశీల్దార్ మహేందర్, ఎస్ఐ: బి మహేష్ ఎలక్ట్రిసిటీ డి ఈ విజయ సారథి, ఇరిగేషన్ డి ఈ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్**
**44 వ వార్డులో సుమన్ మెడికల్ యామా ప్రభాకర్ మరియు పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్ అధ్వర్యంలో జరిగిన గణేష్ పూజా కార్యక్రమాలు**



**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**
సూర్యాపేట పట్టణ ప్రజలు వినాయక చవితి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిమజ్జనం కార్యక్రమంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఊరేగింపులు నిర్వహించాలని సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 44 వ వార్డులో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద సుమన్ మెడికల్ యామా ప్రభాకర్ మరియు పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ పూజా కార్యక్రమంలో కక్కిరేణి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలలో స్థానిక పెద్దలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని నవరాత్రి ఉత్సవాలను కమిటీ చైర్మన్ వీరారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన మౌలిక సదుపాయాలను పర్యవేక్షించిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి







**జహీరాబాద్ నీలగిరి వార్త 11:**
జహీరాబాద్ గణేష్ నిమజ్జనోత్సవం కీ ప్రధాన రహదారులు, జహీరాబాద్ మండల కొత్తూరు(బి) గ్రామం లోని నారింజ ప్రాజెక్ట్ సమీపంలో నిమర్జనానికి సంబంధించిన పనులను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి పర్యవేక్షించారు. నారింజ ప్రాజెక్ట్ వద్ద విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి పనులు తొందరగా పూర్తి చేయాలని, వివిధ శాఖల అధికారులతో మాట్లాడి నిమర్జనం కు సంభందించిన పనులను తొందరగా పనులు పూర్తి చెయ్యాలని ఆదేశాంచారు. ఈ సందర్భంగా అన్ని పనులను ఈ రోజు పర్యవేక్షించారు. పూర్తి కానీ కొన్ని పనులను వెంటనే పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనోత్సవం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం నిమజ్జనోత్సవం జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి, సర్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కర్దాస్ మనోహర్, సర్వజనిక్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లు ఏ మతానికి వ్యతిరేకం కాదు

- **వక్ఫ్ భూ బాధితులలో హిందువులు, ముస్లింలు, ఎస్సీ, ఎస్టీలు అన్ని కులలా వారున్నారు**
- **తెలంగాణ రాష్ట్రంలో 80 వేల ఎకరాల వక్ఫ్ భూములు**
- **జహీరాబాద్ ప్రాంతంలో 1300 వేల ఎకరాల భూమి వక్ఫ్ భూములు**







**జహీరాబాద్ నీలగిరి వార్త 11:**
సోషల్ మీడియాలో వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లు ముస్లింలకు వ్యతిరేకమని కొంతమంది ఎన్డిఏ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని వక్ఫ్ భూ బాధితులలో హిందువులు, ముస్లింలు, ఎస్సీ, ఎస్టీలు అన్ని కులలా వారు ఉన్నారని మహబూబ్ నగర్ ఎంపి %డ% వక్ఫ్ బోర్డు జేపీసీ మెంబర్ డీకే అరుణ పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో వక్ఫ్ భూ బాధిత ముఖా ముఖి సమావేశానికి వారు హాజరై వక్ఫ్ భూ బాధిత రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లు కోసం పార్లమెంటు లో 31మంది సభ్యులతో కూడిన జేపీసీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో తెలంగాణ నుంచి నాకు కూడా ఒక సభ్యురాలిగా అవకాశం లభించిందని తెలిపారు. దేశంలోని ప్రతి చోట ఈ కమిటీ పర్యటించి వక్ఫ్ భూ బాధితుల సమస్యలను తెలుసుకుంటుందని తెలిపారు. త్వరలో ఈ కమిటీ తెలంగాణ రాష్ట్రంలో కూడా పర్యటన చేయనుందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ లో 80 వేల ఎకరాల వక్ఫ్ భూమి ఉందని అన్నారు. వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లు ఎవరికి వ్యతిరేకం కాదని సోషల్ మీడియాలో ఈ బిల్లు ముస్లిం లకు వ్యతిరేకమని ఎన్డిఏ ప్రభుత్వం పై కొంతమంది దృష్ప్రచారం చేస్తున్నారని ఇందులో ఎలాంటి వాస్తవ్యం లేదని అన్నారు. వక్ఫ్ భూ బాధితులలో అన్ని మతాలకు చెందిన చాలా మంది రైతులు ఉన్నారని తెలిపారు. గత ప్రభుత్వాలు కూడా ఎన్నోసార్లు వక్ఫ్ చట్టాలలో సవరణలు చేయటం జరిగిందని పేర్కొన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో 1300 వేల ఎకరాల భూమి వక్ఫ్ లో ఉందని వివిధ గ్రామాల వక్ఫ్ భూ బాధిత రైతులు తమ తమ సమస్యలు చెప్పడం జరిగింది. జహీరాబాద్ ప్రాంత వక్ఫ్ భూ బాధితుల సమస్యలను జేపీసీ కమిటీ ముందు పెట్టడం జగుతుందని మహబూబ్ నగర్ ఎంపీ %డ% వక్ఫ్ బోర్డు జేపీసీ సభ్యురాలు డీకే అరుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ జైపాల్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంచందర్, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, వివిధ గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ మెడిటేషన్ సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
జిల్లా న్యాయసేవాధికార సంస్థ కామారెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ మెడిటేషన్ సెంటర్ ను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కామారెడ్డి జిల్లా చైర్మన్ డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ కామారెడ్డి డాక్టర్ వి. ఆర్.ఆర్.వరప్రసాద్ ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్ మాట్లాడుతూ కమ్యూనిటీ మెడిటేషన్ సెంటర్ ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కమ్యూనిటీలో ఎలాంటి సమస్యలు ఉన్న ఫ్యామిలీ సమస్య కావచ్చు అది సివిల్ సమస్య కావచ్చు ఆ సమస్యను పరిష్కరించేందుకు కమ్యూనిటీ సెంటర్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు, కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్స్ అయినా అలీమోద్దిన్, ఖలీల్ హుల్ల. షేక్ లతీఫ్ లను అభినందిస్తున్నానని తెలిపారు .ఈ కార్యక్రమంలో కామరెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి. కామారెడ్డి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కామారెడ్డి సూపరింటెండెంట్ ఇంద్రసేనారెడ్డి. జూనియర్ అసిస్టెంట్ సమీఉల్లా ఖాన్ . కమ్యూనిటీ మెంబర్స్ మహమ్మద్ ఖలీల్ హుల్ల ,షేక్ అలీమోద్దీన్.షేక్ అబ్దుల్ లతీఫ్. విజయ్ కుమార్. నిర్మల. స్వప్న. కమ్యూనిటీ మెడిటేషన్ వాలంటీర్స్ పాల్గొనడం జరిగింది.

## శ్రీశ్రీశ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

**37 వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన అన్నదానం కార్యక్రమం ప్రారంభించిన బిఆర్ ఎస్ పార్టీ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ కీసర వేణుగోపాల్ రెడ్డి**

**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ రామాలయం వద్ద గత 37 సంవత్సరాల నుండి శ్రీశ్రీశ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఘనంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించడం హర్షణీయమని బిఆర్ ఎస్ పార్టీ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ కీసర వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు రామాలయం గణేష్ వద్ద జరిగిన అన్నదానం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక నాయకులు, యువత ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో జరిగే పూజలలో వార్డు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని ఉత్సవాలు జయప్రదంగా జరుపుతున్నారని అన్నారు. అంబేద్కర్ నగర్ లో యువత ఐకమత్యంతో పనిచేసి వార్డులో ప్రశాంత వాతావరణం నెలకొల్పడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ తరపున అతిధులను ఘనంగా సన్మానించారు. సహస్ర రైస్ మిల్ యజమాని మునగ వెంకటేష్ యాదవ్ విగ్రహాన్ని దాతగా అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కీసర వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బైరబోయిన శ్రీనివాస్, నరెట్ల మల్లేష్ నాయుడు, జల్ల శ్రీనివాస్, జల్లెల అంజయ్య, ఆదిమల్ల వేణు, బొజ్జ మల్లయ్య, దాసరి శ్రీనివాస్, నిమ్మల సాయి, బొజ్జ నవీన్, వడ్డేపల్లి నరేష్, వావిలాల ప్రభాకర్, షేక్ సయ్యద్, మొగిలి మధు, చెరకు రణధీర్, వడ్డెపల్లి మహేష్, పసుపులేటి రవి, కస్తూరి రాము తదితరులు పాల్గొన్నారు.



## అన్ని దానాల్లో అన్నదానమే గొప్పది

**డాక్టర్ ఉజ్వల్ రెడ్డి**





**జహీరాబాద్ నీలగిరి వార్త 11:**
జహీరాబాద్ అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని డాక్టర్ ఉజ్వల్ రెడ్డి తెలిపారు. యువసేన గణేష్ నాగులకట్ట, శివాలయం ప్రక్కన స్వామి వివేకానంద గణేష్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్ని ఆ గణనాథుడిని దర్శించున్నారు. దేవుడైన ఆకలితో ఉన్నవారి కడుపును నింపినవారికి పుణ్యం ప్రసాదించి సంపాదనను అధికం అవ్వడానికి తోడ్పడుతుందని, నిత్యా అన్నదానం చేసిన వారు మంచి స్థాయిలో ఉంటారని డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి అన్నారు. అనంతరం వారికి గణేష్ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. కులమతాలకు అతీతంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, శ్రీకాంత్ రెడ్డి, అరుణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ శేఖర్, రాములు నేత, కాశీనాథు, యువజన నాయకులు అశ్విన్ పటేల్, నరసింహ యాదవ్, చందు, మల్లు, ప్రమోద్, కిరాణ్, తదితరులు పాల్గొన్నారు.

## బిసి పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక



**నీలగిరి వార్త ప్రతినిధి అనిల్ భగత్ :**
మందమర్రి పట్టణ బీసీ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంచిర్యాల జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు ఉదారి చంద్రమోహన్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ బిసి వర్గ ప్రజలకు అన్నివిధాల అన్యాయం జరిగిందని విద్య, ఉపాధి, అధికారంలో సరైన అవకాశాలు లేకుండా పోయిందని అనేక సమస్యల పై ప్రస్తావించారు. అనంతరం పట్టణ బీసీ సంఘంలో సభ్యులకు గుర్తింపు పత్రాలను అందజేశారు. అధ్యక్షుడిగా సకినాల శంకర్, జనరల్ సెక్రటరీ బత్తుల సతీష్ బాబు, కోశాధికారి కడలి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు పోలు శ్రీనివాస్, బొలిశెట్టి రాజన్న, ముఖ్య సలహాదారు నోముల ఉపేందర్ గౌడ్, రామాచారి శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా వేణుగోపాలరావు కుర్ర శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్ తడి గొప్పుల రవి, ఎండి. సలాముద్దీన్, ఉపాధ్యక్షులుగా వొద్దం సాగర్ బాబు, దేవులపల్లి ప్రభాకర్, ఏడులాపురం రాజు పారుపల్లి శివరామకృష్ణ, జాయింట్ సెక్రటరీ ఎం. సత్యనారాయణ గాండ్ల సంజీవ్, తవటం శ్రీనివాస్ వేముల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నర్సోజి పోల్ సంపత్ మదసాని శంకర్ గౌడ్ పూలు కుమార్, మీడియా ఇన్చార్జ్ శ్రీ రామోజీల సంతోషారి, ఎగ్జిట్ ఎగ్జిక్యూటివ్ సబ్యులగా మహారాజుల సంపత్, కటు కోజుల వేణు, దానపల్లి తిరుపతి, గోల్డ్ రాజు దానపల్లి సత్యం, కాగితం శ్రీనివాస్ తదితరులను బీసీ నూతన కమిటీగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల దంపతులు



**నీలగిరి వార్త ప్రతినిధి**
హయత్ నగర్‌లో గల తన గోదాం సాయి శ్రీనివాస బాటిల్స్ ప్రవేట్ లిమిటెడ్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త . మరియు ఐవిఎఫ్ ప్రధమ మహిళ ఉప్పల స్వప్న .
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ వినాయకుని దయ వల్ల దేశ తన కుటుంబ సభ్యులు ఐన కార్మికులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అన్ని వర్గాల ప్రజలు బాగుండాలని ఆ విఘ్నేశ్వరుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గోదాం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బగలాముఖి మాత అష్టమి పూజ మహోత్సవం



**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-**
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రముఖ జ్యోతిష్యులు, భగలాముఖి మాత ఉపాసకులు, ఎల్లారెడ్డి భగలాముఖి పీఠం వ్యవస్థాపకులు క్రాంతి పటేల్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయాన్నే అమ్మవారికి వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం, అర్చన, విశేషమైన పూజ చేయడం జరిగింది. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రెండు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది. ఆ తర్వాత వచ్చిన భక్తులకు దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భగలాముఖి మాత భక్త బృందం పాల్గొనడం జరిగింది.

# మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి అక్కడికక్కడే వ్యక్తి మృతి

నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్,11:



చండూర్ మండలం పుల్లెంల గ్రామానికి చెందిన పోలే రామ శంకర్ తండ్రి శ్రీను అనునతడు మంగళవారం తన కుటుంబ సభ్యులతో కలిసి నాంపల్లి మండలం నేరల్లపల్లి గ్రామంలో మృతి చెందిన వారి బంధువు ఆక రామస్వామి యొక్క అంత్య క్రియలకి హాజరయ్యారు. అనంతరం సాయంత్రం రామ శంకర్ ఒక్కడే తన బైక్ మీద తిరిగి పుల్లెంల గ్రామానికి బయలు దేరగ, అందజ సాయంత్రం 19.30 గంటల ప్రాంతంలో నేరల్లపల్లి గ్రామ శివారుకి చేరుకునేసరికి మూల ములుపు వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న గాతులో బైక్ తో యుక్తంగా పడిపోవడం తో తలకి తీవ్ర గాయం కావడంతో అక్కడి కక్కడే మరణించాడు. మృతుని తండ్రి పోలే శ్రీను ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మొగుళ్ళ శోభన్ తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లావైద్యఆరోగ్యశాఖఅధికారి: డాక్టర్ కోటాచలంఆకస్మికతనిఖీ



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 11

మునగాల:రేపాలప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని మాధవరం, సబ్ సెంటర్ ను జిల్లావైద్యఆరోగ్యశాఖఅధికారి డాక్టర్ కోటాచలం, ఆకస్మికతనిఖీ చేశారు.. ఆయనవెంట సి.సి రవితేజ ఉన్నారు,సిబ్బంది సమయపాలన పాటించాలి ప్రజలకు అందుబాటులో ఉండాలి సీజనల్ గురించి అవగాహన కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.విధుల పట్ల నిర్లక్ష్యంవహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోబడతాయిఅన్నారు.వ్యాధి నిరోదక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి అక్కడికి వచ్చిన గర్భిణీ స్త్రీలను బాలింతలను వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.రికార్డులనుపరిశీలించారు, ప్రజలకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయికాబట్టి సిబ్బంది అందుబాటులో ఉండి వ్యాధులు రాకముందే ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్య పరచాలని కోరారు.ప్రస్తుతం సీజన్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, ఫైలేరియా,డయేరియా,వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తంగాఉంచాలని తెలిపారు.ఈకార్యక్రమంలో,ఆరోగ్య విస్తరణ అధికారి బి భాస్కర్ రాజు, ఎం.ఎల్.హెచ్.పి. శిరీష, హెల్త్ అసిస్టెంట్లు లింగం రామకృష్ణ,లింగయ్య, ఏఎన్ఎంలు శాంతమ్మ,లలిత,ఆశ వర్కర్లు రమణ,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సహకారంతో తాడువాయిగురప్ప వాగుపై ఫార్మేషన్ రోడ్డు పనులు ప్రారంభం

## "పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు"



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 11

మునగాల: మండల పరిధిలోని తాడువాయి గురప్ప వాగుపై ఇటీవలకురిసినఅకాల వర్షానికి తాత్కాలికంగా రోడ్డు నిర్మాణం నీటిలో మునిగిపోయి రాకపోకలునిలిచాయి.ఇట్టి సమాచారం తెలుసుకున్న స్థానిక కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి, వరదలకు తెగిపోయిన ఫార్మేషన్ రోడ్డును పరిశీలించారు, వెంటనే ఫార్మేషన్ రోడ్డు పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు ఇట్టి ఆదేశాల మేరకు బుధవారం ఫార్మేషన్ రోడ్డు పనులు చేపడుతున్న సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కి, తాడువాయి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖతరపున ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖఅధ్యక్షులు వట్టెలసైదులు, మునగాల మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లపల్లి శ్రీనివాస్, గట్టు ఉపేందర్, సోమపంగు గోపి, గిరిజన శక్తి మండల అధ్యక్షులు మలావత్ మహేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మునగాల రైతువేదికలో శాంతి కమిటీసమావేశం"ఎస్సై బి.ప్రవీణ్ కుమార్"

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 11



మునగాల:మండలపరిధిలోని అన్ని గ్రామాల,అన్ని కులాల కుల సంఘాల పెద్ద మనుషులు, మరియు గ్రామపెద్దలు,అన్నిపార్టీల ప్రజా ప్రతినిధులు, అన్ని గ్రామాల వినాయకవిగ్రహకమిటీ పెద్దలు మరియు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియామిత్రులు అందరికీ మునగాల మండల పోలీస్ స్టేషన్ తరపున తెలియపరచడం ఏమనగా రేపు అనగా గురువారం ఉదయం 10:30 గంటలకు మునగాల గ్రామంలోని రైతు వేదిక నందు,గణేష్ నిమజ్జనం పండుగను దృష్టిలో ఉంచుకొని శాంతికమిటీ మీటింగ్ నిర్వహించబడుతుంది.మండల తహసిల్దార్,ఎంపీడీవో, మునగాల సర్కిల్ సి.ఐ. అన్ని డిపార్ట్మెంట్ లకు సంబంధించిన అధికారులు అందరూ కూడా హాజరు కావడం జరుగుతుంది. కావున మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రతి వినాయకఉత్సవకమిటీ సభ్యులుకమిటీ నుంచి ఇద్దరు చొప్పున ఇట్టి సమావేశానికి హాజరై ఇట్టి సమావేశాన్ని విజయవంతం చేయగలరు. మునగాల మండల ఎస్సై.బి ప్రవీణ్ కుమార్, తెలిపారు. మునగాల పోలీస్ స్టేషన్ సెల్ నెంబర్:8 7 1 2 6 8 048.

# అక్రమ పద్దతిలో సిఈఓ భాద్యతలు

## సబ్ స్టాఫ్ విధులు నిర్వహిస్తూ డైరెక్ట్‌గా సిఈఓ

## సినియర్ ని పక్కన పెట్టి జూనియర్‌కు ప్రమోషన్

## పాడి కింద వచ్చిన కమిషన్‌లో కక్కుర్తి

## పది లక్షలకుపైగా కమిషన్ నొక్కిన అధికారి




కల్లూరు, సెప్టెంబర్ 11 నీలగిరి వార్త.

మండలంలో విశాల సహకార పరపతి సంఘంలో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. అధికారులను సైతం పక్కదోవ పట్టించి ఉన్నత స్థాయిలో అధికారం వెల్లబుచుతు న్నాడు ఓ అధికారి.

శ్రీనివాసరావు అనే వ్యక్తి 2006 నుండి విశాల సహకార పరపతి సంఘంలో సబ్ స్టాఫ్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇక్కడ పని చేసే సీఈవో చారి పదవీ విరమణ పొందగా అతని స్థానంలో స్టాఫ్ అసిస్టెంట్గా ఉన్న పరిమి పుల్లారావు సీఈవో అర్హత కలిగి ఉండగా ఆ సిఈఓ ప్లేస్ లో సబ్ స్టాఫ్ గా ఉన్న బీ.శ్రీనివాసరావు ను డైరెక్టుగా సిఈఓ అన్నట్లు పాలకవర్గం తీర్మానం చేసింది.

అసలు కథ ఎంటంటే సబ్ స్టాప్‌గా విధులు నిర్వహించేవారు డైరెక్ట్‌గా సిఈఓ ఐయ్యే చాన్స్ లేదు కానీ కల్లూరు విశాల సహకార పరపతి సంఘం మాత్రం డైరెక్ట్ గా శ్రీనివాసరావు సిఈఓ అయ్యారు.ఇతని కంటే సినియర్ ఉన్న అతన్ని పక్కన పెట్టి శ్రీనివాసరావుకు సిఈఓ పదవి ఇవ్వటం వెనుక రాజకీయం జోక్యంతో అర్హత లేకపోయిన ఇచ్చారు అనే వాదన వినిపిస్తుంది. పాలక వర్గం కూడా జూనియార్ కే మొగ్గు చూపారు. దీంతో విశాల సహకార పరపతి సంఘంలో ఎమి జరుగుతుందో తెలియక ప్రజలు అయోమయం పడుతున్నారు.

అయితే దొడ్డి దారిన సిఈఓ అయిన శ్రీనివాసరావు పై ఉన్నతదికారులకు కల్లూరు పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చెయ్యటంతో అధికారులు కల్లూరు వ్యవసాయ పరపతి సంఘం వద్ద ఎంక్వైరీ చేశారు.ఎంక్వైరీ అధికారులను శ్రీనివాసరావు పక్కదోవ పట్టించాడు.నేను జాయిన్ అయ్యినప్పుడే క్లర్క్ గా జాయిన్ అయ్యాను అని సబ్ స్టాబ్‌గా కాదని వాగ్మూలం ఉచ్చారు. ఎంక్వైరీ అధికారులను సైతం బురిడి కొట్టించే ప్రయత్నం చేశాడు కానీ ఫలించలేదు. 2006 నుండి శ్రీనివాసరావు సర్వీస్ రికార్డు పరిశిలించటంతో శ్రీనివాసరావు అబద్దాలు చెబుతున్నాడని ఎంక్వైరీ అధికారులు నిర్దారించుకున్నారు.పక్కదారిన సిఈఓ అయిన శ్రీనివాసరావు పై ఉన్నదాధికారులకు నివేదిక అందించారు ఎంక్వరి అధికారులు.

ఎంక్వైరీ అధికారులు ఇచ్చిన నివేదికను ఉన్నాధికారులు చూసి చూడనట్లు వ్యహరించి పక్కదారిన సిఈఓ ఐన శ్రీనివాసరావు పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవతో సిఈఓ ఉన్నాదాధికారులను సైతం తన దారికి తెచ్చుకున్నాడని తోటి ఉద్యోగులు, కల్లూరు ప్రజలు గుస గుస లాడుతున్నారు.

అయితే ఇందంతా ఒక ఎత్తు శ్రీనివాసరావు సిఈఓ అయినప్పటి నుండి ధాన్యం కొనుగోలు సేకరణ కి వచ్చే కమిషన్ ఎమైందో తెలియదు.ప్రభుత్వం తరుపున ధాన్యం కొనుగోలు చేసినప్పుడు విశాల సహకార పరపతి సంఘానికి కమిషన్ పడుతుంది.ఆ కమీషన్ సిఈఓ తో పాటు మిగతా ఉద్యోగులకు ఇవ్వాల్సి ఉంది.కానీ ఇక్కడ దొడ్డి దారిన సిఈఓ అయిన శ్రీనివాసరావు ఒక్కడే సుమారు11 లక్షలకు పైగా కమీషన్ ను నొక్కేశాడని పలువురు ఆరోపణ చేశారు.కనీసం తోటి ఉద్యోగులకు పైసా కూడా ఇవ్వలేదు.దీంతో తోటి ఉద్యోగులు బాండ్ పేపర్ పై పాడి కు వచ్చిన కమీషన్ డబ్బులు సిఈఓ ఒక్కడే తీసుకున్నాడని అధికారులకు ఫిర్యాదు చేశారు.దీంతో అక్రమ పద్దతిలో సిఈఓ ఐన శ్రీనివాసరావు పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఫిర్యాదు చేసిన ఇద్దర్ని విధుల నుండి తొలగించారు. దీనిని బట్టి అక్రమ పద్దతి లో సిఈఓ అయిన శ్రీనివాసరావు రెంజ్ ఇట్లే అర్థం అవుతుందని అధికారులకు ఇచ్చే ముడుపుల కోసమే శ్రీనివాసరావు ను సిఈఓ గా చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు.అక్రమ పద్దతిలో సిఈఓ అయిన శ్రీనివాసరావు ను విధుల నుండి తొలగించి చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలుపై వచ్చిన సుమారు 11 లక్షల రూపాయాల కమీషన్‌ను అతని వద్ద రాబట్టాలని కల్లూరు ప్రజలు కోరుకుంటున్నారు. శ్రీనివాసరావుపై వచ్చిన అబియోగాలపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాల్సిందే..

# కళాకారులకు ఎన్ఆర్ఐ సతీష్ దర్భ చేయూత

## 25 వేల ఆర్థిక సాయం అయిదు వేల నిత్యావసర సరుకులు పంపిణీ

## మానవత్వం చాటుకున్న అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ దంపతులు




ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 11 :

ఆపదలో ఆదుకున్న వారే నిజమైన స్నేహితులన్న సామెతకు నిలువుటద్దం ఈ చేయూత. కళాకారులుగా సుపరిచితులై సీనియర్ ఎన్టీఆర్ అభిమానిగా మరణించిన ధరావత్ నరేష్ నాయక్ కుటుంబానికి, అదేవిధంగా యాక్సిడెంట్ జరిగి బ్రెయిన్ సర్జరీ అయిన మరో రచయిత, కళాకారుడు రేలా నాగరాజుకు, మున్నేరు వరద ఉధృతిలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన స్టోన్ శిల్పి కళాకారుడు యన్నం ఉమేష్, వారి కుటుంబ సభ్యులకు సీనియర్ ఎన్టీఆర్ అభిమాని ఎన్నారై సతీష్ దర్భ సహకారంతో అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ ఆయన సతీమణి శైలజతో కలసి 25వేల రూపాయలు, 5 వేల రూపాయల విలువ గల నిత్యావసర వస్తువులను అందజేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆర్గాన్ యాడ్స్ అధినేత దండ లక్ష్మణరావు తో కలిసి అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ మాట్లాడుతూ... కళాకారులుగా కలసి పనిచేసి వారు ఆపదలో ఉన్నప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసిగా ఈ నేల మీద తిరిగాను, ఇక్కడి గాలి, నీరు సేవించాను. నాకు ప్రాణం పోసిన ఈ ప్రాంతం వాసులు ఆపదలో ఉంటే ఎలా మర్చిపోగలనని అన్నారు. మిమిక్రీ కళాకారుడుగా పేదరికం నుండి అనేక కష్టాలు, నష్టాలు చవిచూసి అంతర్జాతీయ స్థాయిలో అమెరికా వెళ్ళి మిమిక్రీ కళాకారుడుగా మంచి పేరు తెచ్చుకున్నానన్నారు. అమెరికాలోని 'సతీష్ దబ్బా' ద్వారా సహాయం అందించేందుకు వచ్చానన్నారు. మున్నేరు వరద బీభత్సానికి అనేకమంది నిరాశ్రయులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మేఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో వస్తువులను పంపిణీ చేసి వారికి బిర్యాని ప్యాకెట్లను పంపిణీ చేసి చేయూతను అందించారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత



నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 11:

మండలంలోని తుంగపాడులో విశ్వాసనీయ సమాచారం మేరకు బుధవారం మధ్యాహ్నం ఒక ఇంటినందు తనిఖీ చేయగా 20 కింటాల బియ్యాన్ని స్వాధీన పరుచుకొనిఅక్రమంగా సేకరించిన వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం శోభన్ బాబు తెలిపారు.

# డాక్టర్ బొలికొండకు మాతృవియోగం

## నివాళులర్పించిన ఎంపీ రామ సహాయం, పలువురు ప్రముఖులు





ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 11:

లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావుకు మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి రమణమ్మ(81) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. స్థానిక శ్రీరక్ష ఆసుపత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆమెకు ముగ్గురు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. ఆమె మృతదేహాన్ని శ్రీనివాసరావు నివాసం ఉంటున్న శ్రీదేవి ఆసుపత్రికి తరలించారు.

**రమణమ్మకు ఎంపీతో పాటుపలువురుప్రముఖులనివాళులు**

రమణమ్మ మృతి చెందిన వార్త తెలుసుకొని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ నగర మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ పాపాలాల్ లు స్థానిక శ్రీదేవి ఆసుపత్రికి వచ్చి రమణమ్మ పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు విక్రం, సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్)రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి గోగినేని వెంకటేశ్వర్లు, నాయకులు అశోక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, పొట్లపల్లి శేషగిరిరావు, బిజెపి జిల్లా నాయకులు అనంతు ఉపేందర్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, నాయకులు మార్కం లింగయ్య గౌడ్ టి ఆర్ ఎస్ నాయకులు కాసాని నాగేశ్వరరావు, హార్వెస్ట్ విద్యా సంస్థ అధినేత రవి మారుతి, ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం నాయకులు ఉడుగు వెంకటేశ్వర్లు, ప్రముఖ కవి సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్య, గోపా జిల్లా అధ్యక్షులు బుడిగె శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు అమరగాని వెంకన్న గౌడ్, జేఏసీ నాయకులు బిచ్చల తిరుమల రావు నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీధర్ గౌడ్, డాక్టర్ వై రవీంద్రనాథ్, డాక్టర్ సతీష్ చౌదరి, డాక్టర్ నారగాని రాంప్రసాద్ గౌడ్, డాక్టర్ పొట్లపల్లి కిషోర్ గౌడ్, తదితరులు రమణమ్మ మృతదేహంపై పూలు వేసి, నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం జరిగిన రమణమ్మ అంతిమయాత్రలో గౌడ సంఘ నాయకులు తొలుపునూరి దానయ్య పోతకాని కృష్ణారావు గౌడ్, ఊడుగు శ్రీనివాసరావు గౌడ్, కుమిలి శ్రీనివాసరావు గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, మిత్రులు బంధువులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో మిన్న

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-



అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో మిన్న అని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. గణేష్ నవరాత్రుల్లో భాగంగా బుధవారం ఐదో రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 45వ వార్డు శ్రీ వాసవి కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన దాతగా వ్యవహరించి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో పవిత్రమైంది అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా 45వ వార్డులు వినాయక విగ్రహాలు నెలకొల్పడంతో పాటు ఎక్కువగా అన్నదానాలకు ప్రాముఖ్యతనిస్తూ ఆర్థికంగా సహకరిస్తున్నామని తెలిపారు. కుల మతాలకతీతంగా జరుపుకొని వినాయకుని పండుగలో అన్నదాన దాతగా వ్యవహరించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ నెల 16న జరిగే గణేష్ నిమజ్జోత్సవాన్ని శాంతియుతంగా జరుపుకొని సూర్యాపేటలో 45 వార్డు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకొని నడుచుకోవాలని అన్నారు. వినాయకుని ఆశీస్సులతో 45వ వార్డు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. గజ్జి నాగేందర్, మిట్టపల్లి రమేష్, నగిరి సుదర్శన్, నల్లపాటి రమేష్, తేడ్ల యాదగిరి, యమ సందీప్, యమ లక్ష్మీనారాయణ, శిరీష,శ్రీదేవి,జ్యోతి,కలకోట నరసయ్య, రేవతి, దేవరశెట్టి సురేష్, గుమ్మడి వెల్లి సత్యనారాయణ, గుండా శంకర్, అనురాధ,రాధిక తదితరులు పాల్గొన్నారు.

# తాడువాయి గురప్పవాగుపై ఫార్మేషన్ రోడ్డు పనులు ప్రారంభం

## "పనులను పరిశీలిస్తున్న మండల అధికారులు తహసిల్దార్ ఆండ్ ఎంపీడీవో





మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 11

మునగాల: మండల పరిధిలోని తాడువాయి గురప్పవాగుపై ఇటీవలకురిసినఅకాలవర్షానికి తాత్కాలికంగా రోడ్డు నిర్మాణం నీటిలోమునిగిపోయి రాకపోకలునిలిచాయి.ఇట్టి సమాచారం తెలుసుకున్న స్థానిక కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి, వరదలకు తెగిపోయిన ఫార్మేషన్ రోడ్డును పరిశీలించారు, వెంటనే ఫార్మేషన్ రోడ్డు పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు ఇట్టి ఆదేశాల మేరకు బుధవారం ఫార్మేషన్ రోడ్డు పనులు చేపడుతున్న సందర్భంగా పనులను పరిశీలన కొరకు మండల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, పరిశీలించిన వారు మాట్లాడుతూ, ఫార్మేషన్ రోడ్డు పనులు పటిష్టంగా చేపట్టాలని కాంట్రాక్టర్,కు పలు సూచనలు చేశారు,ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖఅధ్యక్షులు వట్టెలసైదులు, మునగాల మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లపల్లి శ్రీనివాస్, గట్టు ఉపేందర్, సోమపంగు గోపి, గిరిజన శక్తి మండల అధ్యక్షులు మలావత్ మహేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ ఎక్స్ రోడ్ విఘ్నేశ్వరుని మండపంలో సప్త హారాలు

హనుమాన్ నగర్ ఎక్స్ రోడ్ లో ప్రతిష్టించిన 14వ గణేష్ ఉత్సవాలు

సప్త హారతుల కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

అత్యంత వైభవంగా సప్త హారతి



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని తాటి కోల్ ఎక్స్ రోడ్ విడియాల నరసింహ ఇంటి వద్ద ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరునికి బుధవారం స్వామివారికి అక్షయ అర్చన అభిషేకాలు వేద బ్రాహ్మణులచే సప్త హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ముక్కోటి దేవతలకు సప్త హారతులు అందించే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించామని కన్నుల పండుగగా సాగిన సప్తహారతి చూసిన వారికి చూసినంత అని తెలిపారు. పురాణాలను చెడును పారదలడం కోసం మంచి కోసం జ్యోతులను వెలిగించారనివిఘ్నేశ్వరుడు ప్రకృతి దేవుడని జ్ఞాన జ్యోతి వెలిగించి ఆరాధన చేయాలని అన్నారు ఆత్మకు ప్రతీక జ్యోతి అని మనలో ఉన్న చెడు గుణాలను తొలగించేందుకు జ్యోతులు వెలిగించాలని వారు తెలిపారు. బ్రాహ్మణులు వేద మంత్రాలతో ధన ధన ధన గంటలు మోగిస్తూ సాక్షాత్తు భగవంతుడే దిగివచ్చిన విధంగా జరిగిందని తెలిపారు. మొదటి రోజు విగ్రహ ప్రతిష్ట కలశం పూజ, రెండవ రోజు గరిక పూజ , నాలుగవ రోజు హెూమం సాయంకాలం కోలాటం నిర్వహించామని పేర్కొన్నారు . గణనాథుని యొక్క కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. సాయంకాలం మహిళలచే కోలాటాలు భజనలు నృత్యాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకుతీర్థప్రసాదాలను అందించారు.

# తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తుకు బాటలు

- విద్యార్థులు నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలి
- ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనది, ఆదర్శనీయమైనది
- చిన్నారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు గత 20 ఏండ్లకు పైగా పోటీ పరీక్షలు నిర్వహిస్తున్న హమీద్ షేక్ సేవలు నిరుపమానం
- వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం : డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్





నీలగిరి వార్త / సెప్టెంబర్ 11 నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

చతరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేస్తారని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అభిప్రాయపడ్డారు. టీచర్స్ మార్గదర్శనం మేరకు విద్యార్థులు నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలని అభిలషించించారు. ఉపాధ్యాయ దినోత్సవం- సెప్టెంబర్ 5 సందర్భంగా నల్లగొండ జిల్లా ప్రఖ్యాత స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్,సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులను ఘనంగా సత్కరించి బహుమతులు ప్రదానం చేసిన కార్యక్రమంలో డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడారు. చిన్నారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు గత 20 ఏండ్లకు పైగా పోటీ పరీక్షలను నిర్వహిస్తున్న హమీద్ షేక్ సేవలు నిరూపమానమైనవని అభినందించారు. నేటి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకొని నిల్చోవాలంటే విద్యార్థుల్లో ప్రేరణ అత్యవసరమని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. వ్యాసరచన పోటీల్లో పాల్గొనడం ద్వారా లేఖనా సామర్థ్యాలు వృద్ధి చెందుతాయని సూచించారు. గత 20 ఏండ్ల నుంచి 20 వేలకు పైగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించిన మిత్రులు హమీద్ షేక్ ను ఈ సందర్భంగా మరోసారి అభినందిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులను బాధ్యతయుత భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదే అని డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ తెలిపారు. విద్యార్థులు తమ అమూల్యమైన సమయాన్ని సామాజిక మాధ్యమాల వైపునకు మళ్లించకుండా పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని కోరారు. వ్యాసరచన పోటీల్లో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని అబీన ముస్కాన్ ప్రథమ స్థానంలో, ఆదిత్య హై స్కూల్ కు చెందిన 7వ తరగతి విద్యార్థిని జె.భవ్య ద్వితీయ స్థానంలో, అభ్యాస్ టెక్నో స్కూల్ కు చెందిన 10వ తరగతి విద్యార్థిని ఎల్.అక్షత తృతీయ స్థానంలో నిలిచారు. వీరితో పాటు కైరలి స్కూల్ కు చెందిన ఏడో తరగతి విద్యార్థి ఎ.అలెక్ తేజ్ కన్సోలేషన్ బహుమతికి ఎంపికయ్యారు. వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులను జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ చేతుల మీదుగా జ్ఞాపికలు, పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ పోగుల సందీప్, నాగరాజు, సైదులు, జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్ వ్యభిచార గుట్టురట్టు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

నిజామాబాద్ నగర శివారులోని ఒక స్టార్ హెూటల్ పై పోలీసులు రైడ్ చేశారు. బుధవారం రాత్రి విశ్వసనీయ సమాచారం మేరకు డిచ్పల్లి పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో హైటెక్ వ్యభిచారం గుట్టు రట్టయింది. ఇతర ప్రాంతాల నుంచి యువతులను, మహిళలను తీసుకువచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నట్టు పోలీసుల దాడిలో బహిర్గతమైంది. ఈ సందర్భంగా వీటులను, మహిళలను యువతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతంలో పేకాట నిర్వహించినప్పుడు ఒకసారి పోలీసులు దాడి నిర్వహించారు. ఇప్పుడు ఏకంగా వ్యభిచారం నిర్వహణ వ్యవహారం బహిర్గతం కావడం గమనార్హం.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషక మాస వారోత్సవాలు

అంగన్వాడీలను సద్వినియోగం చేసుకోవాలి

పోషణ అభినయలో భాగంగా పోషక మాస కార్యక్రమాలు

ముఖ్య అతిథులుగా దేవరకొండ ఇన్చార్జి ఎంపీడీవో నీలిమ పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ

బాలింతలు గర్భిణీలు పోషక విలువలు గల పదార్థాలను తీసుకోవాలి

గర్భిణీలు సాధారణ కాన్పుకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఐరన్ మాత్రలు తప్పక వాడాలి

సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ కోసం కృషి చేద్దాం

పోషక గని అంగన్వాడి కేంద్రం సంపూర్ణ ఆరోగ్యం కోసం

జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎంపీడీవో మెడికల్ ఆఫీసర్ సిడిపిఓ

చిన్నారులకు వెల్ బేబీ షో బహుమతులు అందజేత

గర్భిణీలకు శ్రీమంతం

చిన్నారులకు అన్న ప్రసన

పోషక విలువలపై మాట్లాడిన పలువురు ముఖ్య అతిథులు

ఘనంగా జరిగిన పోషక మాసం ముగింపు









దేవరకొండ నీలగిరి వార్త

బాలింతలు గర్భిణీలు కిశోర బాలికలు ఆరోగ్యకరమైన పోషక విలువలు కలిగిన పదార్థాలను తీసుకోవాలని తద్వారా పరిపుష్టి సాధించి తల్లి బిడ్డ శక్తివంతంగా తయారవుతారని దేవరకొండ ఇన్చార్జి ఎంపీడీవో నీలిమ అన్నారు. దేవరకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని దేవరకొండ మండల సెక్టార్ కు సంబంధించి పోషణ అభినయలో భాగంగా బుధవారం పోషక మాస కార్యక్రమాన్ని స్థానిక మోడల్ పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ ఇన్చార్జి ఎంపీడీవో నీలిమ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ పాఠశాల హెచ్ఎం సువర్ణ ఏ సి డి పి ఓ లు అనురాధ, కజిత బేగం సూపర్వైజర్స్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులతో వెల్ బేబీ షో నిర్వహించి గ్రోత్ బరువు ఉన్నటువంటి సీతారాం తండా కు చెందిన బుజ్జికి బహుమతిని అందించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు అన్న ప్రసన నిర్వహించి గర్భిణీలు తల్లులు కిషోర్ బాలికలతో అత్యంత సంబరంగా సాగింది . ఈ సందర్భంగా సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ కిశోర బాలికలు మానసిక స్థైర్యంతో అనుకున్న లక్ష్యాలను చేరాలని తెలిపారు. అందుకోసం శారీరక దృఢత్వం కోసం మానసిక పరివర్తన కోసం పోషక పదార్థాలు తీసుకోవాలని తెలిపారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్స్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్లో 100కెవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

వార్డు వార్డు పర్యటిస్తా వార్డు సమస్యలు పరిష్కరిస్తా

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల తో మరింత నాణ్యమైన విద్యుత్తు సరఫరా

పట్టణ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తా

ప్రతి వార్డులో విద్యుత్ దీపాలు నూతన వెలుగులు

అన్ని వార్డుల పరిస్థితి స్థితిగతులు నాకు తెలుసు ఎమ్మెల్యే

దశలవారీగా అన్ని సమస్యలు పరిష్కరిస్తా

100 కే.వి మూడు ట్రాన్స్ఫార్మర్లను ఒకేసారి ప్రారంభించిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యేను చాలువతో ఘనంగా సన్మానించి 8 వ,వార్డు కౌన్సిలర్ నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్







దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని 8వ వార్డు గాంధీ నగర్ తిరుమల తిరుపతి కళ్యాణ మండపం మరియు10వ వార్డు అయ్యప్ప నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన 100కేవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,100కేవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను రిబ్బెన్ కట్ చేసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం పలు కాలనీ కౌన్సిలర్లు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా గృహాలకు మరింత నాణ్యమైన విద్యుత్ అందించాలన్న సంకల్పంతో రెండు 100%ఖఎ% పవర్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రతి వార్డులో ఉదయం వార్డు పర్యటన నిర్వహిస్తానని అన్ని వార్డులలో విద్యుత్తు మురుగునీరు డ్రైనేజీ లో పరిసరాల పరిశుభ్రతపై మున్సిపల్ చైర్మన్ తో పర్యటిస్తానని సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు పట్టణంలోని అన్ని వార్డులలో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల ద్వారా నాణ్యమైన విద్యుత్తు సరఫరా అవుతుందని విద్యుత్తు సమస్యలేని పట్టణంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనూస్,మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వైస్ చైర్మన్ రహతల్లి,పట్టణ మాజి సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, మాజి మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస యాదవ్, జయప్రకాష్ నారాయణ, శ్రీశైలం యాదవ్,సైదులు, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, రైస్ ఆమ్మద్,గాజుల మురళి ఇమ్మడి భద్రయ్య,, శిరందాస్ కృష్ణయ్య, థౌఫిక్, లక్ష్మీపతి, కిరణ్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మనం మనబడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపూజ దినోత్సవం

పడమటి పల్లి పూర్వ ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు

కీర్తిశేషులు కొప్పుల రామ్ రెడ్డి కీర్తిశేషులు రాపోలు నరసింహ జ్ఞాపకార్థం ఉపాధ్యాయులకు సన్మానం

దేవరకొండ మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

ఆదర్శంగా నిలుస్తున్న మనం మనబడి ఫౌండేషన్

అనేక విద్య వైద్య ఆరోగ్య కార్యక్రమాలు

విద్యలో రాణించే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

చదువుకోలేని పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సన్మానాలు

పూర్వ విద్యార్థుల సంకల్పానికి అభినందలు తెలియజేస్తున్న ప్రజలు

వయసులో చిన్న అయినా కార్యక్రమాలు బహు అద్భుతం

మంచి ఆలోచన కలిగిన ఇలాంటి సంస్థను నేను ఎప్పుడు ఎక్కడ చూడలేదు

యువతకు ఆదర్శం మనబడి ఫౌండేషన్

ముఖ్య అతిథి దేవరకొండ జడ్జి కెవిఎస్ హరీష్ బాబు

దేవరకొండ నీలగిరి వార్త





విద్యార్థుల ఉన్నతి కోసం ఉపాధ్యాయులు శ్రమించి భావి భారత పౌరులను తయారు చేయడం కోసం తమ సర్వస్వాన్ని ధారపోస్తారని దేవరకొండ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కం అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ దేవరకొండ కెవిఎస్ హరీష్ బాబు అన్నారు. పడమటిపల్లి మనం మనబడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాపోలు నరసింహ (విశ్రాంత ప్రధానోపాధ్యాయులు) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పడమటిపల్లి మరియు కొప్పుల రాంరెడ్డి విశ్రాంత తెలుగు పండిట్ గారల జ్ఞాపకార్థంగా ఉత్తమ ప్రధానోపధ్యాయులకు పురస్కార కార్యక్రమం బుధవారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగస్తుల భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువే అన్నిటికీ మూల కారణమని గురు బోధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. ఆనాటి ఉపాధ్యాయుల యొక్క నిబద్ధత క్రమశిక్షణను నేటి ఉపాధ్యాయ లోకం సైతం ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు . విద్యార్థుల్లో దాగి ఉన్న విజ్ఞాన గనిని బయటికి తీసి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులను తెలిపారు. దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్ మాట్లాడుతూ మనం మనబడి ఫౌండేషన్ ద్వారా ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సన్మానించడం ఎంతో శుభ సూచకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనం మనబడి ఫౌండేషన్ అధ్యక్షులు సూరేపల్లి వెంకట్ , ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు .టీ నరసింహ, కోశాధికారి నల్ల మాద నారాయణరెడ్డి , జాయింట్ ట్రెసరరీ శివకుమార్, జాయింట్ సెక్రటరీ విజయలక్ష్మి, జాయింట్ సెక్రటరీ నరేష్ రెడ్డి, చీఫ్ అడ్వైజర్ పల్లా దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కిన్నెర యాదయ్య, ఎగ్సిక్యూటివ్ మెంబర్స్ శ్రినయ్య, లింగయ్య, రాజశేఖర్ కొప్పుల రామీ రెడ్డి కుమారులు కొప్పుల చంద్ర శేఖర్ రెడ్డి, సురేందర్ రెడ్డి , కుమార్తె అడపాల సుజాత మాధవరెడ్డి ,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం

### అన్నదాన కార్యక్రమం పాల్గొన్న రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిర వార్త

జై బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మహా గణనాథుని వేడుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు తిరుమలేష్, యాదగిరి సాగర్, దయాకర్ సాగర్, కే రాము యాదవ్, కాలనీ ఉపాధ్యాయులు రాయుడు, భువన్, రాజు, రమేష్, కృష్ణ, కాలనీ పెద్దలు మహిళా సంఘాలు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న రోడ్డు మరమ్మత్తును చేపట్టాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ శ్రీను నాయక్



షాద్ నగర్ నీలగిరి వార్త

కేశంపేట్ మండలం : మండల పరిధిలోని వర్షం తాకిడికి పాడైన రోడ్డు మరుమత్తులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మరియు సిఐటియు ఆధ్వర్యంలో కేశంపేట మండల తాసిల్దార్ గారికి విన్నవించినట్టు వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ శ్రీను నాయక్ సిఐటియు మండల కన్వీనర్ బేరి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్నటి వరకు కురిసిన వర్షాలకు కూలిన ఇండ్ల బాధితులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని,వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండలంలో అనేక గ్రామాలలో ఇండ్లు కూలిపోయాయని కాబట్టి ప్రభుత్వం అధికారులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అట్టి కుటుంబాల అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా గ్రామాల్లో అంటూ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున వాటి నివారణకు తాత్కాలిక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరారు మరియు వర్షాల తాకిడికి దెబ్బ తిన్నా రహదారులకు మరమ్మతులు చేపట్టాలని గండ్లు పడిన కట్టలు తెగిన చెరువులతోపాటు తో భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను అంచనా వేసి నష్టపరిహారం అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తదితరులు ఎస్ మచందర్. జే మహేష్. పి మహేష్. ఆంజనేయులు గౌడ్ మహేష్ పాల్గొన్నారు.

## హఫీజ్ పేట్ గ , కుమ్మర బస్తీలో శ్రీ వినాయక ఉత్సవ కమిటీ , కుమ్మర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



శేరిలింగంపలి నీలగిరి వార్త

శ్రీ బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజ అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. బస్తీ వాసులు , భక్తులు , అందరూ అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొనీ స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి. జగదీశ్వర్ గౌడ్ , మూసపేట డివిజన్ బీజేపీ కార్పొరేటర్ కొడిచేర్ల మహేందర్ ,బీజేపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మూల అనిల్ గౌడ్ , కుమ్మర సంఘం అధ్యక్షులు వెంకటేష్ , హఫీజ్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్ , రామకృష్ణ గౌడ్ , హఫీజ్ పేట్ హనుమాన్ యూత్ అధ్యక్షులు నరేందర్ గౌడ్ , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు శ్రీధర్ రావు , రవి గౌడ్ , మాణిక్ రావు , కుమ్మర సంఘం నాయకులు పాపయ్య , లక్ష్మణ్ , రమేష్ , మహేష్ , శ్రీశైలం , జితేందర్ , బాబు , యాదగిరి , వెంకటేష్ , భిక్షపతి , రామకృష్ణ , రాకేష్ , సాయి కుమార్ , శ్రీకాంత్ , క్రాంతి , రవితేజ , సాయి హర్షిత్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## దళిత బిడ్డ పెళ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత

### ఆపద్బాంధవుడిగా ఆడబిడ్డల వివాహానికి అండగా నిలుస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్త



ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు11):

హైదరాబాద్ నాగోల్ లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో నాగోల్ కి చెందిన సుమలత వివాహానికి పూస్తే మట్టెలు చీర,గాజులను టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ,రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త బుధవారం అందజేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక పేద కుటుంబాలకు చెందిన వారికి పూస్తే మట్టెలు చీర గాజులు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తండ్రి లక్ష్మణ్ , వారి కుమారుడు బాల కిషన్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ దమ్ముంటే రాజీనామా చేసి గెలువు

**కాంగ్రెస్ కండువా కప్పుకోలేదా..? చేరింది అవాస్తవమా..?**
**ప్రతిపక్ష పార్టీలోనే ఉన్నా అన్నావు కదా.. భారాస పార్టీ ఆఫీసుకు రా**
**ఊసరవెల్లిలా రంగులు మార్చడం గాంధీకే సాధ్యం**
**శేరిలింగంపల్లి ప్రజలు అరికెపూడికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు**
**భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. ప్రతిపక్ష పార్టీలకు ఇవ్వాల్సిన పదవిని పార్టీ మారి అధికార పార్టీ కాంగ్రెస్ కండువా కుప్పుకున్న అరికెపూడికి ఇవ్వడం అన్యాయమన్నారు. అరికెపూడి గాంధీకి సిగ్గు ఉంటే రాజీనామా చేసి గెలిచి పదవిని తీసుకోవాలని సవాల్ విసిరారు. తాను పార్టీ మారలేనని అంటూ అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ కండువా కుప్పుకుంది నిజం కాదా..? అని ప్రశ్నించారు. అరికెపూడి గాంధీ సవట రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించిన పాపానికి వారికి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు శేరిలింగంపల్లిలో భారాసను గెలిపిస్తే తానే గెలిచినట్లుగా బిల్డప్ ఇస్తూ ఇప్పుడు నిజాన్ని అబద్ధం చేసే కుట్రలు పన్నుతున్నారన్నారు. తాను ప్రతిపక్షంలోనే ఉన్నానని చెప్పడంపై తీవ్ర స్థాయిలో రవీందర్ యాదవ్ మండిపడ్డారు. కాంగ్రెస్ కండువా కప్పుకుంది నీవు కాదా అరికెపూడి గాంధీ అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా నీ నోటితో నువ్వు చెప్పింది కూడా అవాస్తవమేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ లోకి వెళ్తున్నానని ప్రకటించింది కూడా నువ్వు కాదా ..? అరికెపూడి గాంధీ అని నిలదీశారు. అరికెపూడి గాంధీ ఇన్నాళ్లు ప్రజలను మోసం చేస్తూ వచ్చారని, ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని కూడా అపహాస్యం చేస్తున్నారని వెల్లడించారు. అరికెపూడి గాంధీ వెంటనే శేరిలింగంపల్లి ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే అరికెపూడి గాంధీపై భారాస పోరాటం చేయనున్నట్లు వెల్లడించారు. శేరిలింగంపల్లి ప్రజలకు అండగా భారాస ఉంటుందని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఊసరవిల్లి లాంటి అరికెపూడి గాంధీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## అక్రమ నిర్మాణాలను సహించేది లేదు నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తాం : సీఎం రేవంత్ రెడ్డి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలోని అక్రమ నిర్మాణాలను విడిచిపెట్టి వెళ్లాలని లేదంటే నిర్దాక్ష ణంగా కూల్చివేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మొత్తం 23 ప్రాంతాల్లో 262 అక్రమ నిర్మాణాలను కూల్చివేసి వందల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు ప్రభుత్వానికి హైడ్రా నివేదిక సమర్పించింది. రెండు నెలలుగా చెరు వులు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణా లను కూల్చివేస్తోంది. ఈ క్రమంలోనే రామ్నగర్ మణెమ్మ గల్లీలో 3, గగన్ పహాడ్ అప్పా చెరువులో 14, అమీన్పూర్ పెద్ద చెరువు పరిధిలో 24, మాదాపూర్ సున్నం చెరువులో 42, దుండిగల్ కత్వా చెరువు పరిధిలో 13 అక్రమ నిర్మాణాలను తొలగించినట్లు హైడ్రా వెల్లడించింది.

**అమీన్ పూర్లో 51 ఎకరాలు స్వాధీనం.**

అత్యధికంగా అమీన్ పూర్లో 51 ఎకరాలు, మాదాపూర్ సున్నం చెరువు పరిధిలో 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. హైడ్రాకు ఐపీఎస్ అధికారి రంగనాథ్ కమిషనర్గా వ్యవహరిస్తున్న నేపథ్యంలో దీనికి ప్రత్యేక పోలీసు సిబ్బందిని కేటాయిస్తూ డీజీపీ కార్యాలయం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. 15 మంది సీఐ స్థాయి, 8 మంది ఎస్ఐ స్థాయి పోలీసు అధికారులు ఆక్రమణల కూల్చివేత కోసం పనిచేయనున్నారు.

## ఐదవ రోజు అన్నదాన ప్రసాదం నిర్వహించిన ఉద్యోగ సంఘాల నాయకులు



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మాడల్ వినాయకుడు మండపం వికారాబాద్ కలెక్టరేట్ లోని వినాయకుని సన్నిధిలో 5వ రోజు మహా అన్నదానం కార్యక్రమంలో భాగంగా నాలుగో తరగతి ఉద్యోగ సంఘం నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ దానం చేసిన అన్నదానానికి మించిన సంతృప్తి ఉండదని పట్టెడు అన్నం పెట్టడంలో ఉన్న తృప్తి మరెందులో దొరకదని అన్నారు. అన్నదానం దేవుని సన్నిధిలో చేస్తే మరింత పుణ్యఫలం, ప్రమోషన్లు, పై అధికారులతో మంచి గుర్తింపు, దొరుకుతోందని అన్నారు. ఆ వినాయకుని కృపకు పాత్రులం అవుతామని పేర్కొన్నారు. తమ ఉద్యోగుల సం ఘం సభ్యుల సహాయ సహకారలతో ప్రతి సంవత్సరం నిత్య అన్నదానం గణపతి నవరాత్రులలో జరపడం జరుగు తుందని ఉద్యోగ సంఘ నాయకులు వెల్లడించారు.

ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ప్రెసిడెంట్, సెక్రటరీ, వికారాబాద్ జిల్లా తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, మరియు కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, సహాయ అధ్యక్షులు, కార్య నిర్వాహక కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు. కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



## నాలలపై ఖరీదైన విల్లాలు వర్టెక్స్ కింగ్స్టన్ పై హైడ్రా కమిషనర్కు ఫిర్యాదు చేసిన బొల్లంపల్లి దామోదర్ రెడ్డి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

అక్రమంగా అడ్డు అదుపు లేకుండా చెరువులు కుంటలు అనే తేడా లేకుండా వర్టెక్స్ కింగ్స్టన్కు చెందిన బిల్డర్ ఏకంగా విల్లాలు , భవనాలు వెలుస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదని రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి కాన్స్టషన్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేశారు. నల్ల గండ్ల చెరువు క్రింద ఉన్న ఎకరాల 37,21 గుంటల్లో 400,500 గజాలలో 242 ఖరీదైనా గేటేడ్ కమ్యూనిటీ విల్లాస్ లను వర్టెక్స్ కింగ్స్టన్ నిర్మిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు ఎక్కడో విదేశాల్లో ఉన్న కస్టమర్స్ లోన్ ద్వారా కొన్నారని వాళ్లు నష్టపోతారని. పేర్కొన్నారు. ఫైల్ నెంబర్ 1/%జ% 20 /12940/2020 హెచ్ ఎం డి ఏ పర్మిషన్ నెంబర్ 1/%జ% 20/02691/తేదీ 19-02-2021 నల్ల గండ్ల చెరువు క్రింద ఉన్న నాల సుమారు 125 ఫీట్స్ ఉండే నాలా ప్రస్తుతం 5 ఫీట్లకు పరిమితం చేశారని ఆయన లేఖలో పేర్కొన్నారు ఈ యొక్క నాలాలలో ఉన్న నల్ల గండ్ల గ్రామానికి చెందిన నాలాలో సర్వే నెంబర్ 117,118, 135, 136,165,166,167,189,192,193,194, ఈ. యొక్క సర్వే నెంబర్ నాలాలో ఉన్నవి కానీ వర్టక్స్ కింగ్స్టన్ నిర్మిస్తున్నా భారీ ఖరీదైన విల్లాలు నల్ల గండ్ల చెరువు క్రింద నిర్మిస్తూ ఉన్నందున హెచ్ సి యు యూనివర్సిటీ నుంచి వచ్చిన నీళ్ళు చెరువు లోకి వెళ్లి అలుగు ద్వారా క్రింద ఉన్న నాలాల ద్వారా బాంబే హై బ్రిడ్జి ద్వారా తారా నగర్ అండర్ రైల్వే బ్రిడ్జి ద్వారా నుండి వెళ్తున్నాయి ఈ యొక్క బిల్డర్ వర్మ, మురళి మోహన్ విల్లాల పై ఇరిగేషన్ నాలా ఆక్ట్ పై



అధికారులపై కేసులు నమోదు చేయాలని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేశారు చెరువులను, కుంటలను నాలాలను కాపాడాలని కోరారు అక్రమంగా నిర్మిస్తున్న వివరాలను తెప్పించుకొని ఆదాయం కొల్లగొడుతున్న వర్టిక్స్ కింగ్స్టన్ పర్మిషన్ రద్దు చేయాలని దామోదర్ రెడ్డి ఫిర్యాదు లో పేర్కొన్నారు.

## ముఖ్య మంత్రిని కలిసిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ , సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ (పి ఎ సి)గా నియమితులైన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని స్థానిక ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ తో కలసి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలవతో సత్కరించిన చందానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , శ్రీ ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , పృథ్వీ గాంధీ తదితరులు పాల్గొన్నారు...

## గణేష్ ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోగల వెజిటేబుల్ మార్కెట్, హుడా ట్రేడ్ సెంటర్, తారానగర్, లింగంపల్లి చైతన్య స్కూల్, తారానగర్ బస్తీలలో గణేష్ మండపాలలో ముఖ్య అతిధులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని ఆ గణనాథుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, విష్ణు వర్ధన్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గడ్డం రవి యాదవ్, తదితర గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు.. యూత్ సభ్యులు, మార్కెట్ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మానవసేవే మాధవసేవ మల్కాజ్గిరి టీం



మల్కాజిగిరి నీలగిరి వార్త ప్రతినిధి

ఖమ్మం వరద బాధితులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో మల్కాజిగిరి కి చెందిన మానవసేవే మాధవసేవ టీం, గత మూడు రోజుల నుండి మానవసేవ మాధవసేవ గ్రూప్ సభ్యుల తో పాటు మల్కాజిగిరి కుషాయిగూడ తో తమ శ్రేయోభిలాషి నుంచి సేకరించిన 15 క్వింటాళ్ల బియ్యం, నిత్యవసర సరుకులను, మంగళవారం ఉదయం మల్కాజిగిరి గౌతమ్ నగర్ చౌరస్తా నుండిహఖమ్మం కి ఆటో ద్వారాహౌనిత్య నిత్యవసరాల సరుకులతో బయలుదేరి, ఖమ్మంలోని కర్ణ గిరి గృహకల్ప కాలనీ, జలగం నగర్ బస్తీలో వరద బాధితులకు బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవ ప్రతినిధి కుమ్మరి రాజు మాట్లాడుతూ, ఖమ్మంలో వరద బాధితులు సహాయ కోసం ఎదురు చూస్తున్నారని, మల్కాజ్గిరి తో పాటు ఇతర జిల్లాలోని ఉన్న ప్రజలు, ఎన్జీవోలు, ఖమ్మం వరద బాధితకు తోచిన సహాయాన్ని చేసి వాళ్ళని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ ప్రతినిధులు కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, పోచంపల్లి మహేష్ , వెంకటరమణ, నరేష్ తో పాటు స్థానికు విలేకరులు చంద్రశేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లేశం గౌడ్ కాంప్లెక్స్ గణపతి నిమజ్జనోత్సవం



హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు11):

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీ లోని జి.మల్లేశం గౌడ్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా నెలకొల్పిన గణేశుడు కాలనీ భక్తుల చేత విశేష పూజలు అందుకొని బుదవారం గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా గణేష్ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ మండపానికి విచ్చేసిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజలందరి పైన గణపయ్య ఆశీస్సులు ఎల్లవేళలా అందించి ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్లేశం గౌడ్ కాంప్లెక్స్ లోని కుటుంబాల సభ్యులు, కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.